మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
శనివారం | 11 | నవంబర్ | 2023 | పేజీలు : 13




# దేశానికున్న ఆస్తి యువత

## భారత్ జోడో యాత్రతో యువతకు రాహుల్ గాంధీ స్ఫూర్తి
## ఖమ్మంలో అరాచక శక్తుల సంగతి తేల్చాలి
## ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, నవంబర్ 10(మనం బ్యూరో):** దేశానికున్న అస్తి ,ప్రపంచంలో మన దేశం అగ్రగామిగా ఉందంటే కారణం యువతేనని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం పట్టణలోని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ యువం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో తుమ్మల మాట్లాడారు. తొలుత ఖమ్మ ఆర్అండ్బి గెస్ట్ హౌజ్ నుండి మయూరిసెంటర్, వైరా రోడ్ మీదుగా నెహ్రూ నగర్ వరకు రోడ్షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ పట్టణ ప్రజల నుండి భారీ స్పందన లభించింది. అనంతరం యువం ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన ఆత్మీ సమ్మేళనంలో తుమ్మల మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, స్వామి వివేకానంద పుట్టిన దేశం ఇదని, తెలంగాణ భవిష్యత్తు కాదు దేశం భవిష్యత్తు మార్చే శక్తి యువత కు ఉందని అన్నారు. భారత్ జోడో యాత్రతో యువతకు రాహుల్ గాంధీ స్ఫూర్తి గా నిలిచారన్నారు. తెలంగాణ యువతకు గత పదేళ్ల లో అన్యాయం జరిగిందన్నారు. యువత నోట్లో మన్ను కొట్టారని, ఆ మన్ను మీరు ఎన్నికల్లో బిఆర్ఎస్కు కొట్టాలని సూచించారు. తెలంగాణ కల సాకారం చేసిన సోనియమ్మ, రాహుల్ గాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. కొండలు పిండి చేసే శక్తి మీకుంది....బీ.అర్.ఎస్ ఓ లెక్కా.. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఖమ్మం లో వేలాది గా యువత కథం తొక్కారు. ఖమ్మం లో అరాచక శక్తులు సంగతి మీరు తేల్చాలంటూ యువతనుద్దేశించి ప్రసంగించారు. ఖమ్మం లో అక్రమంగా పోలీస్ కేసులు పెట్టినోళ్ళ సంగతి చూద్దామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం ఖమ్మం లో యువత కథం తొక్కాలని కోరారు. ఈ సమ్మేళనంలో వైద్యులు కూరపాటి ప్రదీప్, ఖమ్మం నగర అధ్యక్షులు జావిద్, వర్కింగ్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

## చివరి రోజు పోటాపోటీగా నామినేషన్లు –13న నామినేషన్ల పరిశీలన
## 15న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన
## ఖమ్మం జిల్లాలో 147 మంది అభ్యర్థులు.. 215 నామినేషన్లు
## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 136 మంది అభ్యర్థులు.. 211 నామినేషన్లు




**ఖమ్మం, నవంబర్ 10(మనం బ్యూరో):** శాసనసభ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 3వ తేదీన నామినేషన్ల స్వీకరణ ప్రారంభ మెంది. చివరి రోజు పోటాపోటీగా నామినేషన్లు వేశారు. శుక్ర వారం ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్కుమార్, కొత్త గూడెంలో వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంఎల్ఏ జలగం వెంక ట్రావ్, పినపాకలో రేగా కాంతారావు నామినేషన్ వేశారు. ఖమ్మం జిల్లాలో 147 మంది అభ్యర్థులు 215 నామినేషన్లు వేయగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 136 మంది అభ్యర్థులు.. 211 నామినేషన్లు దాఖలు చేశారు. శనివారం నుండి నామినేషన్లు పరిశీలన ఉంటుంది. 13న స్క్రూటినీ ప్రక్రియ పూర్తవుతుంది. 15న నామినేషన్ల ఉపసంహరణ ఉంది. ఆ రోజే నియోజకవర్గాల వారీగా బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారు.

# 78 స్థానాలతో కాంగ్రెస్‌దే విజయం

- నెల రోజుల్లో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- మధిర సమగ్ర అభివృద్ధి నా ధ్యేయం
- జోరుగా భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం



**మధిర,నవంబర్10(మనం న్యూస్)**: రాష్ట్రంలో కాంగ్రెస్ వేవ్ సునామీగా వస్తున్నదని, 78 అసెంబ్లీ స్థానాలతో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తదనీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆ ప్రభుత్వ ఏర్పాటులో మధిర దశా దిశ నిర్దేశించేదిగా ఉండటానికి తనను నాలుగోసారి ఎమ్మెల్యేగా దీవించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మధిర పట్టణంలోని నందిగామ, కళామందిర్ రోడ్, మెయిన్ రోడ్డు, రాయపట్నం సెంటర్లో ని షాప్ టు షాప్ ప్రచారం నిర్వహించారు. ప్రతి దుకాణం యజమాని, కస్టమర్లు మరియు బాటసారులను కలుసుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్ లో రోడ్డు పక్కన ఉన్న స్ట్రీట్ వెండర్స్ వద్దకు వెళ్లి వారి యోగ క్షేమాలు అడిగి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు ఉదయం మధిర చెరువు కట్టపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మార్నింగ్ వాక్ ప్రచారం చేశారు. మార్నింగ్ వాకర్స్, స్విమ్మర్స్ తో సమావేశమయ్యారు ఈ సందర్భంగా వారు భట్టి విక్రమార్కకి పూలమాలవేసి శాలువా కప్పి ఆయన చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రజల సంపద ప్రజలకు పంచాలని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. మధిర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, మధిరలో చెరువులను టూరిజం హబ్ గా తీర్చిదిద్దడంతో పాటు మత్స్య అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. ఫాస్ట్ గ్రోయింగ్ సిటీగా మధిరను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రానున్న ఐదేళ్లు పనిచేస్తానని చెప్పారు. మధిరకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడానికి మాస్టర్ ప్రణాళికను రూపొందించానని, మధిరను సుందరమైన పట్టణంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. పత్తి, మిర్చి, వరి, పసుపు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. మధిర బిడ్డగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల గౌరవాన్ని పెంచానే తప్ప ఎక్కడ తగ్గించలేదన్నారు. మధిర ప్రజల బలం, ఓటర్ల ఆశీర్వాదం వల్లనే సీఎల్పీ లీడర్ గా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణలో పీపుల్స్ ప్రభుత్వం రావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశానని చెప్పారు. ఓటు వేసిన మధిర ప్రజలు తలదించుకునేలా చిల్లర మల్లర రాజకీయాలు ఎన్న డూ తాను చేయలేదన్నారు. మధిర ప్రజలు తల ఎత్తుకొని చూసేలా, నిత్యం పతాక శీర్షికలో ఉండే విధంగా ప్రతిపక్ష నాయకుడిగా చట్ట సభలో ప్రజల గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నించి, ప్రభుత్వం మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేసినట్లు వివరించారు. ఈ ప్రచారంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కేసీఆర్....2014కు ముందు నీ ఆర్థిక పరిస్థితేంటి..?

## –లక్ష కోట్లు కొల్లగొట్టిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి
## – పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం రూరల్, నవంబర్ 10(మనం న్యూస్):** తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ అని, 2014 కు ముందు కేసీఆర్ ఆర్థిక పరిస్థితి ఏంటి, ఇప్పుడు ఆర్థిక పరిస్థితి ఏంటి అని ప్రజలు ఆలోచించాలని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూలిపోయే డ్యాములు కట్టి లక్ష కోట్ల రూపాయలు కొల్లగొట్టాడని, అక్రమంగా సంపాదించిన లక్ష కోట్లు డబ్బులు పెట్టి మూడోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్న కేసీఆర్ కు బుద్ది చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ అభద్రతకు గురి కావద్దని, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత ప్రతి ఆడబిడ్డకు రెండు వేల ఐదు వందలు జమ చేయడం తో పాటు,రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలకు 2లో..

# అరుణవర్ణ కాంతులతో ఎరుపెక్కిన మధిర..

- మధిర నియోజకవర్గ కామ్రేడ్స్ లో ఉప్పొంగిన ఉత్తేజం..
- 4000 మందితో భారీ ర్యాలీ
- సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ నామినేషన్







**మధిర, నవంబర్ 10(మనం న్యూస్):** ఎవరినో గెలిపించడానికో, మరెవరినో ఓడించడానికో ఎన్నికల్లో సిపిఐ(ఎం) పోటీ చేయడం లేదని, మధిర గడ్డపై ఎర్రజెండా సత్తా చటడం కోసం ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తున్నామని తమ్మినేని చేసిన ఉపన్యాసం కార్యకర్తలలో నూతన ఉత్తేజం, ఉత్సాహం నింపింది. ఎన్నికల సమరంలో ఎర్ర జెండ సత్త చాటాలని సిపిఐ(ఎం) కార్యకర్తలు నయా జోష్ తో మధిర పట్టణంలో భారీగా నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ నామినేషన్ ర్యాలీకి నియోజకవర్గం పరిధిలోని మధిర ,ఎర్రుపాలెం ,బోనకల్, చింతకాని, ముదిగొండ, మండలాల నుంచి స్వచ్ఛందంగా 4000మంది భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలి వచ్చారు.మధిర పట్టణంలో నందిగామ రోడ్డు పెట్రోల్ బంక్ పక్కన బహిరంగ సభ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ సెంటర్, వైఎస్ఆర్ రెడ్డి గార్డెన్ వరకు పట్టణంలో ఎర్ర దళంతో, కోలాటాలతో బారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పోతినేని సుదర్శన్ రావు, సిఐటియు అఖిల భారత కోశాధికారి. సాయిబాబా, వెంకట్,సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు.పొన్నం వెంకటేశ్వరరావు,

**,సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులుచింతలచెర్వు కోటేశ్వరరావు**

ప్రదర్శన ముందు భాగంలో ఉండి నడిపించారు.గిరిజన నృత్యాలు, మహిళల కోలాటం, డప్పు దళం డాన్స్ లతో కార్యకర్తలు ఉత్సాహంగా పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఒక్కరు అరుణ పతాకాన్ని చేతపట్టి సిపిఎం అభ్యర్థులను గెలిపించండి అంటూ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎక్కువ సంఖ్యలో ప్రజలు, పార్టీ అభిమానులు తరలిరావడంతో సభ ప్రాంగణం కూడా ఎర్రదలంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో శీలం నర్సింహారావు, మందా సైదులు మండవ ఫణీంద్ర కుమారి, మద్దాల ప్రభాకర్ పడకండి మురళి, రాధాకృష్ణ,మధు, రామ నరసయ్య, ధిరిశాల జగన్మోహన్ రావు, వాసిరెడ్డి సుందరయ్య, విల్సన్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేసా :
- మాలోత్ రాందాస్ నాయక్





**వైరా, నవంబర్ 10(మనం న్యూస్ ):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వైరా అసెంబ్లీ అభ్యర్థిగా మాలోతు రామదాసు నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరావు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ జన సమీకరణతో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా దురాగ్రసాద్ మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ను గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. పేదలకు సంక్షేమ పథకాల అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. గ్యారంటీ పథకాలపై ప్రచారం చేపట్టాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాందాస్ నాయక్ మాట్లాడుతూ కెసిఆర్ గారడీ మాటలతో అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేసారని, ఏ ఒక్క హామీ కూడా నేరవేర్చలేదని విమర్శించారు. కెసిఆర్ ని నమ్ముకుంటే ఉన్నది అమ్ముకోవడమే అని 10సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజలకు అది చేస్తాము ఇది చేస్తాము అని మాయమాటలు చెప్పారు తప్ప చేసిందేమి లేదని అన్నారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ అని కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి జరుగుతుందని తనను నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజకవర్గం ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్త అన్నారు. ఆయన్ను అధికా మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్,సూరంపల్లి రామారావు, కట్ల రంగారావు మున్సిపల్ చైర్మన్ జయపాల్,నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేగొమ్మలో గడప గడప కు దీపిక రెడ్డి ప్రచారం



**కూసుమంచి,నవంబర్ 10 ( మనం న్యూస్ )** :కూసుమ ంచి మండలం చేగొమ్మ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీపిక రెడ్డి , ఆమెతో పాటుగా గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ,చాలా ఆదరణగా ,ఆప్యా యంగా, మహిళల ఆదరించి ,కందాల గెలుపు కోసం పెద్ద ఎత్తున కదిలినారు, చేగు మ్మ గ్రామాల్లో కందాల ఉపేందర్ రెడ్డికి అత్యధిక ఓట్ల మెజార్టీ వస్తుందని హామీ ఇచ్చారు.

# బిఆర్ఎస్ కు మద్దతు ఇవ్వాలని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలను కోరిన సండ్ర



**కల్లూరు నవంబర్ 10( మనం న్యూస్):** మండల కేంద్రంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థలను, యాజమాన్యాలను, అధ్యాపకులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలిసి బి అర్ ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఅర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. అభివృద్ధి ని మరింత కొనసాగించే విధంగా బి అర్ ఎస్ ప్రభుత్వానికి మరో అవకాశం కల్పించి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, బి అర్ ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ రావూఫ్, ఇసాక్, సోషల్ మీడియా ప్రతినిధులు సిహెచ్ కిరణ్ , ఏనుగుల అంజి , ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఐదు కేజీల గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు



**మధిర, నవంబర్ 10(మనం న్యూస్):** జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఖమ్మం వారి ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం ప్రసాద్ నేతృత్వంలో విశ్వసనీయ సమాచారం మేరకు మధిర రైల్వే స్టేషన్ మరియు రైల్వే ట్రాక్ పరిసరాలలో అనుమానాస్పద ప్రాంతాలలో చేసిన తనిఖీలలో 5 కేజీల ఎండు గంజాయిని నిర్జన ప్రదేశంలో స్వాధీనం చేసుకున్నారు ఇట్టి గంజాయి యొక్క సంబంధిత వ్యక్తులు ఎవరూ దొరకలేదు కావున ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం ప్రసాద్ తెలిపారు. గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలను తీసుకున్న అమ్మిన రవాణా చేసిన ఎన్డిపిఎస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ దాడులలో ఎస్సైలు జి చంద్రశేఖర్, ఎం శార్వాణి మరియు కానిస్టేబుల్స్ సిహెచ్ గోపి , షేక్ రియాజ్, షేక్ ముస్తఫా పాల్గొన్నారు.

# యువ ఓటర్లకు ఓట్ పై అవగాహన




**మధిర,నవంబర్10(మనం న్యూస్):**జిల్లా కలెక్టర్ మరియు ఎలక్షన్ అధికారి ఆదేశాలమేరకు ఎస్ విఈఈపి భాగముగా అసెంబ్లీ ఎలెక్షన్స్ సందర్భముగా శ్రీ నిధి డిగ్రీ కళాశాల నందు ఓట్ పై ఓటరు ప్రాముఖ్యత ఓటు హక్కు వినియోగంపై విద్యార్ధిని విద్యార్థు (యువ ఓటర్)లకు అవగాహన కార్యక్రమము నిర్వహించి విద్యార్థులతో ఓట్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి , ఎంపిడిఓ సీలార్ , శ్రీ నిధి కాలేజ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


# పొంగులేటి గెలుపుకై.. సిపిఐ ఇంటింటి ప్రచారం



**ఖమ్మం రూరల్ , నవంబర్ 10(మనం న్యూస్):** మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో ఆ ప్రాంత సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆధర్యంలో ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం ముమ్మరంగా నిర్వహించారు. తొలుత అక్కడి ఆంజనేయస్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ డ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా దండి రంగారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో రాక్షస పాలనను ఓటు అనే ఆయుదంతో ప్రజలు గద్దె దించాలన్నారు. ఆ పరిపాలనకు తీసి పోనివిధంగా పాలేరులోను 5సంవత్సరాలు కొనసాగిందన్నారు. వీరి ఆగడాలకు చరమగీతం పాడేందుకు హస్తం గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంపటి సురేందర్, అక్కినపల్లి కర్ణాచారి, కోట శ్రీనివాస్ రెడ్డి, వెంపటి రాము, రెబ్బగొండ్ల గోపి, రాజు, కృపాకర్, యోబు, కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్నాయక్, వెంపటి రవి, వెంపటి వెంకన్న, ప్రతిమచారి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్, కోటూరి మానవతారాయ్

## – కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ లో చేరిన సత్తుపల్లి నేతలు



**,సత్తుపల్లి నవంబర్ 10(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో తరపున పోటీ చేసేందుకు మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్, కోటూరి మానవతారాయ్ , సత్తుపల్లి బరిలో నిలిచినప్పటికీ అధిష్టానం సత్తుపల్లి టికెట్టు చివరి నిమిషంలో దక్కకపోవడంతో తన అనుచరులుతో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో శుక్రవారం సాయంత్రం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు, వీరితోపాటు సత్తుపల్లి నియోజకవర్గం ముఖ్య నాయకులు , పలువురు కార్యకర్తలు , మాజీ ప్రజాప్రతినిధులు ఐదు మండలాల నాయకులు తదితరులు బీఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు,.....

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం కృషి చేద్దాం

## రాజ్యసభ సభ్యులు, సత్తుపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జ్ బండి పార్థసారథి రెడ్డి



**సత్తుపల్లి నవంబర్ 10(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు ప్రతి ఒక్కరినీ నాయకుని కార్యకర్త బాధ్యత అని వారి గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పని చేద్దామని రాజ్యసభ సభ్యులు, సత్తుపల్లి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జ్ బండి పార్థసారథి రెడ్డి సత్తుపల్లి మండల పరిధిలో ఏర్పాటుచేసిన మండల నాయకులు సమావేశంలో నాయకత్వానికి దిశా నిర్దేశం చేశారు. ప్రతీ ఇంటికి బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలను గ్రామాలలో జరిగిన అభివృద్ధిని తెలుపుతూ ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,....

# కాంగ్రెస్ స్వతంత్ర అభ్యర్థిగా ధారావత్ రామ్మూర్తి నాయక్ నామినేషన్



**వైరా, నవంబర్ 10 (మనం న్యూస్ ):**

వైరా నియోజక వర్గం కాంగ్రెస్ టిక్కెట్ ఆశించి చివరి వరకు ప్రయత్నించినా ఫలితం దక్కని ధారావత్ రామ్మూర్తి నాయక్ చివరి నిముషం లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశానని, కష్ట పడిన తనకే టిక్కెట్ వస్తుందని ఆశపడినట్లు తెలిపారు. కష్ట పడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీ లో గుర్తింపు లేదని రుజువు అయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజక వర్గం ప్రజల కోరిక మేరకే స్వతంత్ర అభ్యర్థిగా రంగం లో నిలుస్తున్నట్లు వివరించారు. జోడో యాత్ర విజయవంతం లో తన పాత్ర ఉందని అన్నారు. వైరా నియోజక వర్గ కేంద్రం లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు టాక్రే, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి తో భారీ ప్రదర్శన,భహిరంగ సభ నిర్వహించి నియోజక వర్గంలో కాంగ్రెస్ నాయకుడిగా మంచి గుర్తింపు పొందారు. అర్ధ బలం,అంగ బలం కలిగి ఉన్న రామ్మూర్తి నాయక్ కు టిక్కెట్ వస్తుందని ఆయన అనుచరులు విస్తృతంగా ప్రచారం చేశారు. తనను ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.

# మా ఊరు అభివృద్ధి కోసం మా మ్యానిఫెస్టో కావాలి

## – ఇందుర్తి సురేందర్ రెడ్డి



**కారేపల్లి, నవంబర్ 10 (మనం న్యూస్);** మా ఊరు అభివృద్ధి కోసం మా మేనిఫెస్టోను అమలు చేయాలని కోరుతూ కారేపల్లి గ్రామానికి చెందిన సామాజిక స్ప్రృహ కలిగిన వ్యక్తిగా కోరుతున్నానని ఇందుర్తి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద సింగరేణి గ్రామం అభివృద్ధి కోసం అసెంబ్లీ ఎన్నికలలో నిలబడబోయే అభ్యర్థులకు మా ఊరు మా మేనిఫెస్టో పేరుతో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా సింగరేణి గ్రామ సమీపంలో బొగ్గు గనులు బయటపడగా, బొగ్గుగనులకు ఈ గ్రామం పేరే పెట్టుకున్న సింగరేణి సంస్థ రికార్డ్ స్థాయిలో బొగ్గు ఉత్పత్తిని చేస్తూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. మన దేశంలోనే అగ్రగామి సంస్థగా ఇప్పటికీ కొనసాగుతున్న సింగరేణి సంస్థకు పుట్టినిల్లు అయిన సింగరేణి ఉరఫ్ కారేపల్లి గ్రామం మాత్రం నేటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దత్తత తీసుకుంటున్నామని అనేకసార్లు ప్రకటించినా ఆచరణకు మాత్రం నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్య రాష్ట్ర పాలనలో ఎంతో నిరాదరణకు గురైన సింగరేణి గ్రామం స్వరాష్ట్రమైన తెలంగాణ లోనైన అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు ఆశించినా, అభివృద్ధి మాటేమోగాని కనీసం తగిన గుర్తింపుకైనా సింగరేణి గ్రామం నోచుకోలేదన్నారు. ప్రతి సంవత్సరం సింగరేణి ఆవిర్భావ దినోత్సవం అధికారికంగా సింగరేణి గ్రామంలో జరుపుతామని సంస్థ ప్రతినిధులు అనేకసార్లు హామీలు ఇచ్చిన అవి నీటిమూటలుగానే మిగిలిపోయాయి అన్నారు. బొగ్గు గనుల పుట్టినిల్లుగా సింగరేణి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని,ఈ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతూ ఈనెల 30వ తేదీన జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో వైరా శాసనసభ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఆయా పార్టీల అభ్యర్థులకు మా ఊరు-మా మ్యానిఫెస్టో పేరుతో ఈ వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వం ఇప్పటికైనా సింగరేణి గ్రామ ఘన చరిత్రను గుర్తించి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే గాక బొగ్గు గనుల పుట్టినిల్లు అయిన సింగరేణి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతూ 10 అంశాలతో ఈ మ్యానిపెస్టో ను అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వాముల పూజా కార్యక్రమంలో పాల్గొన్న కందాల



**కూసుమంచి , నవంబర్ 10 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలం లోక్యా తండాలో ఎంపీటీసీ జర్పుల బాలాజీ స్వగృహం లో , అయ్యప్ప స్వామి భక్తుల పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతోటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు, అయ్యప్ప స్వామి మిమ్మల్ని మీ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలతో చల్లంగా చూడాలని ఈ సందర్భంగా , దేవుడిని ప్రార్థించినారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జరుపల బాలాజీ నాయక్, సర్పంచి ,గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిహెచ్ సి లో ఘనంగా ఆయుర్వేద దినోత్సవం



**కారేపల్లి, నవంబర్ 10 (మనం న్యూస్)** ;ఆయుర్వేదని మూలం ధన్వంతరి అని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు జి తన్మయి అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆయుష్ హాస్పిటల్ నందు శుక్రవారం వైద్యురాలు జీ తన్మయి ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు . ముందుగా ఔషధ శాస్త్రాన్ని సూచించిన ఆయుర్వేద దేవుడుగా ప్రసిద్ధి చెందిన ధన్వంతరి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం లేని కాలంలో సైతం ధన్వంతరి గ్రంథంతో ఎన్నో రకాల వ్యాధులను నయం చేసిన ఘనత ఉందన్నారు. ప్రస్తుత కాలంలో సైతం ఎన్నో రకాలైన మొండి రోగాలకు వైద్యం పనిచేసిన సంఘటనలు. కొల్లల్లు గా ఉన్నాయన్నారు. పూర్వకాలం నుండి ఆయుర్వేద వైద్యానికి ప్రాముఖ్యం ఉందని, ఆయుర్వేదంతో అన్ని జబ్బులను నయం చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది స్వాతి, ప్రభాకర్, మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్, విధులు శ్రేష్ఠ, ప్రభంద, తులసిదాస్, సూపర్ వైజర్ లు సూర్యం, పద్మ, సిహెచ్ఓ భద్రయ్య, స్టాఫ్ నర్సులు తదితులు పాల్గొన్నారు.

# కన్న కూతురును హత్య చేసిన తండ్రి

- భూ ఆస్తి వివాదం లో కూతురు, అల్లుడు పై దాడి
- దాడిలో మృతి చెందిన కూతురు
- అల్లుడు కి గాయాలు– పరిస్థితి విషమం





**వైరా, నవంబర్ 10(మనం న్యూస్ ):** కనిపెంచిన కన్న తండ్రే కూతురును దారుణంగా హత్య చేసి కూతురు పాలిట కాలాయముడయ్యాడు. కూతురు అల్లుడుపై తండ్రి గొడ్డలి, కత్తితో దాడి చేయడంతో కూతురు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన వైరా మండలంలోని తాటిపూడి గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. అల్లుడు చావు బతుకుల మధ్య ఉన్నాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన అతన్ని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం జిల్లా వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన తండ్రి పిట్టల రాములుకి కుమార్తె ఉషశ్రీకి ఆస్తుల విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా వివాదం నెలకొంది. ఉషశ్రీ తాత మన్యం వెంకయ్యకు సంబంధించిన ఆస్తిని మనవరాలు ఉషశ్రీ పేరుతో రిజిస్టర్ చేయటంతో గొడవలు ప్రారంభమయ్యాయి.ఈ వివాదంపై గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు చుట్టూ ఇరువర్గాలు తిరిగిన పరిష్కారం కాలేదు. శుక్రవారం ఉదయం ఉషశ్రీ ఇంటి వద్ద తండ్రి పిట్టల రాములు మధ్య వాగ్వి వాదం జరిగింది. ఈ వివాదం తీవ్రం కావడంతో తండ్రి పిట్టల రాములుతో పాటు అతని కుమారులు నరేష్, వెంకటేష్ గొడ్డలి, కత్తి తీసుకొని కూతురు ఉషశ్రీ, అల్లుడు కృష్ణపై విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ దాడిలో ఉషశ్రీ అక్కడికక్కడే మృతి చెందింది. కృష్ణకు తీవ్ర గాయాలవడంతో స్థానికులు అంబులెన్స్ లో వెంటనే ఆసుపత్రికి



తరలించారు. సంఘటనా స్థలాన్ని వైరా ఏసిపి రహమాన్, సీఐ సాగర్ ఎస్సై మేడ ప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేశారు.

# మతోన్మాద బిజెపి, బిఆర్ ఎస్, ఎంఐఎం లను ఓడించండి

– సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు

**వైరా, నవంబర్ 10(మనం న్యూస్ ):** దేశంలో క్రిస్టియన్లు, ముస్లింలు, ఆదివాసులు పేద ప్రజలపై మనువాద మతోన్మాదం పేరుతో హింసకాండను, నరమేధాన్ని కొనసాగిస్తూ దేశాన్ని మతం మంటలలో ఉంచుతున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వంత పాడుతున్న టిఆర్ఎస్ ఎంఐఎం పార్టీలను ఓడించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు శుక్రవారం పిలుపునిచ్చారు. శుక్రవారం వైరాలో విక్రమ్ భవనంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో వైరా అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అవగాహన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.వైరా డివిజన్ పార్టీ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు జనరల్ బాడీకి అధ్యక్షత వహించారు.వైరాలో నియోజక వర్గ జనరల్ బాడీలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఇంటికో ఉద్యోగం, కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్లు, మన నీళ్లు మన నిధులు ఆత్మగౌరవంగా బ్రతుకుదామని ఆశలు పెట్టి ప్రజల ఓట్లు వేయించుకొని గద్దె మీద కూర్చున్న తర్వాత ప్రజల ఆశలను నీరుగార్చారని, అతి దారుణంగా మోసం చేశారని ఆయన విమర్శించారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి, ప్రభుత్వ భూములను అసైన్డ్ భూములను ధనవంతులకు కట్టబెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖజానాని కొల్లగొట్టి అవినీతిపరుడుగా మారారని, తన కుటుంబానికి అన్ని రాష్ట్ర వనరులు సమకూర్చే విధంగా పాలన కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. వందల కోట్ల రూపాయల తో కొత్త సెక్రటేరియటును, ప్రగతి భవన్ ను పేద ప్రజలకు విద్యా వైద్య ఆరోగ్య సదుపాయాలను సమకూర్చటంలో ఘోరంగా విఫలమైనాదని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అధిక ధరలు, నిరుద్యోగం, ప్రజా వ్యతిరేక చట్టాలకు కెసిఆర్ మద్దతునిస్తున్నాడని ఆయన చెప్పారు . ఎంఐఎం పార్టీ కూడా టిఆర్ఎస్ ద్వారా బిజెపికి బిటీంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. హక్కుల కోసం ప్రశ్నించిన మేధావులను భయంకరమైన ఉపా, టాడా, దేశ ద్రోహ కర చట్టాలను ఉపయోగించి జైళ్ల లో పెడుతున్నారని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య, ఆవుల అశోక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, వైరా




డివిజన్ కార్యదర్శి అర్జున్ రావు ప్రసంగించారు. అరుణోదయ కళాకారులు పాటలు పాడారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు పాశం అప్పారావు, సీఎల్ సీ జిల్లా నాయకులు డి శిరీషా, పార్టీ జూలూరుపాడు మండల కార్యదర్శి బానోతు ధర్మ, వైరా పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు, కొనిజర్ల మండల పార్టీ కార్యదర్శి తడకమల్ల సీతారాములు, పార్టీ డివిజన్ నాయకులు, అరుణోదయ జిల్లా కార్యదర్శి గద్దం లక్ష్మణ్,రాపోలు కృష్ణ, గోగుల సోములు,బండారు భద్రయ్య,తేజ్యా, వడ్డే సత్యం,పార్టీ కారేపల్లి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్,బెజవాడ రాము, కొల్లి నాగేశ్వరరావు, బొడ్డుపుల్లయ్య, మోదుగు లాలమ్మ,గండికోట బాబు, ఎల్లండి సుభద్ర,భద్రయ్యతదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన టిడిపి నేతలు



**కల్లూరు నవంబర్ 10 (మనం న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలల్లో పోటీలో ఉండబోమని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేయటంతో టిడిపి శ్రేణులు కొంత సందిగ్దంలో ఉన్నారు. ఈ క్రమంలో సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల అధ్యక్షులు, ప్రధాన నేతలు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి స్పష్టమైన నిర్ణయంతో కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సమక్షంలో ఐదు మండలాల మండల అధ్యక్షులు ముఖ్య నేతలు పాల్గొని కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నట్లు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపికి నియోజకవర్గంలో బలమైన ఓటు బ్యాంకింగ్ ఉందని టిడిపి ఓటింగ్ తో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి గెలుపు కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. గతంలో కూటమిలో భాగంగా టిడిపి అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు ఎలా పనిచేశారో ఇప్పుడు నయవంచన లేకుండా అదే తరహాలో కాంగ్రెస్ అభ్యర్థి కోసం పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బి చిట్టిబాబు, కార్కర్ల రంగారావు, పోట్రు శ్రీనివాసరావు, జె విజయదాసు, కట్టా గోపాలరావు, మాదాల గోపాలరావు తో పాటు తల్లాడ, వేంసూరు, పెనుబల్లి సత్తుపల్లి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన జడ్పిటిసి



**కల్లూరు నవంబర్ 10 (మనం న్యూస్):** మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన ముదిగొండ కృష్ణయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ ముదికొండ కృష్ణయ్య ఇంటికి వెళ్లి ఆయన ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్ తో పాటు గ్రామ సర్పంచ్ మోదుగు సుబ్బారావు, ఎంపీటీసీ మర్సకట్ల మేరమ్మ, పోచారం సొసైటీ చైర్మన్ నర్వనేని పెద్ద అంజయ్య, నర్వనేని ప్రసాదు, దేవభక్తుని వీరరాఘవ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఏపీడీ



**ఏన్కూరు, నవంబర్ 10(మనం న్యూస్):** మండలంలోని పలు నర్సరీలను ఏపీడీ శ్రీదేవి పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని ఏన్కూరు, జన్నారం, నూకలంపాడు తదితర గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించి, బ్యాగ్ ఫిల్లింగ్ పనులను పూర్తి చేయాలని అన్నారు. నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉపాధి పనులను వెంటనే చేపట్టాలని, కూలీలు ఎక్కువమంది వచ్చేలా చూడాలన్నారు. పంట కాలువలు, చెక్ డ్యామ్ ల పూడికతీత పనులు, కందకాల త్రవ్వటం తదితర పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిత్తలూరి సూర్యయ్య, టిఏలు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయం మేరకే పని చేస్తాం

-- ఎన్నికల అభిప్రాయ సేకరణ సమావేశంలో

జిల్లా అధికార ప్రతినిధి మండేపుడి



**కారేపల్లి,:** తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అధినాయకత్వం నిర్ణయం మేరకే కార్యకర్తలందరూ సమిష్టిగా పని చేస్తామని ఖమ్మం జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కారేపల్లి లో జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం క్రియాశీలకం కాబోతుందని, ఆ దిశగా అభిప్రాయ సేకరణ చేపట్టి పార్టీ నాయకత్వానికి అందజేయనున్నామన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ వైరా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాధ్యులను కలిసి మద్దతు ఇవ్వాలని కోరారని ఆ విషయాన్ని సైతం రాష్ట్ర, జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకొని వెళ్లినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఎన్నికలలో తెలుగుదేశం ఎటువైపు ఉంటుందో రాష్ట్ర ప్రజానీకం చూస్తుందని ప్రజలు, కార్యకర్తలు అభిమానులు అందరి కోరిక మేరకు తెలుగుదేశం నిర్ణయం ఉంటుందన్నారు.

# సిపిఐ(ఎం) త్యాగాల చరిత్రకు ఓట్లు వేయండి

## –డబ్బు సంచులు, అవకాశవాదులను ఓడించండి.–సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**వైరా, నవంబర్ 10(మనం న్యూస్ ):** అవకాశవాద రాజకీయాలు చేస్తున్న అభ్యర్థులను ఓడించి ఎన్నో త్యాగాలు చేసి ప్రజా పోరాటాలు చేస్తున్న భుక్యా వీరభద్రంను గెలిపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. శుక్రవారం వైరా పట్టణంలో సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా వీరభద్రం నామినేషన్ సభను జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణ శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోపం స్పష్టంగా కనిపిస్తుందని, కమ్యూనిస్టులను బలహీన పరిచి అడ్డు అదుపు లేకుండా దోపిడీ చేయాలని బూర్జువా పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని, వారి డబ్బు మదం, అవకాశవాద రాజకీయాలను ఓడించాలని, ప్రజలు చారిత్రక నిర్ణయం తీసుకొని సిపిఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మిగతా పార్టీల అభ్యర్థులు ఇవాళ ఏ పార్టీలో ఉన్నారో, రేపు ఏ పార్టీలో ఉంటారో కూడా వారే చెప్పలేని పరిస్థితి ఉందని, ప్రజలను దోపిడీ చేసి సంపాదించిన డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసే వాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు. సాగునీరు, పోడు పట్టాలు, గిరిజనుల హక్కులు సామాజిక న్యాయం కోసం పోరాటాలు చేస్తూ వైరా ప్రజల కోసం జైలు జీవితం గడిపిన ఘన చరిత్ర భూక్యా వీరభద్రంకు ఉందని, కార్పొరేట్లు, కమ్యూనిస్టులకు మధ్య జరిగే పోటీలో ప్రజల పక్షాన నిలబడే సిపిఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సింహం ఎప్పుడూ సింగిల్ గానే వస్తుందని, ఈ ఎన్నికల్లో సిపిఐ(ఎం) సింహం లాగా ముందుకు వస్తుందని, కమ్యూనిస్టుల సత్తా చాటాలనే ఖమ్మం జిల్లాలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నామన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిపిఐ(ఎం)కు మంత్రి పదవులు ఇస్తామనడం విడ్డూరంగా ఉందని, ప్రధాని పదవిని తృణప్రాయంగా వదిలేసిన చరిత్ర సిపిఐ(ఎం) పార్టీకి ఉందని గుర్తు చేశారు. బిజెపిని ఓడించాలనే లక్ష్యం కోసం అన్ని పార్టీలను ఐక్యం చేస్తున్నామని, తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్న స్థితిలోనే మునుగోడులో బిఆర్ఎస్ మద్దతు ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో 9 ఏళ్లుగా బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా పోరాటం చేసింది సిపిఐ(ఎం) మాత్రమేనని స్పష్టం చేశారు. సిపిఐ(ఎం) వేసే ప్రతి ఓటు ఆయుధం అని, బూర్జువా పార్టీలకు ముళ్ళు కర్రలాగా పని చేస్తుందని, వామపక్షాల అవసరాన్ని గుర్తించి నిరంతరం ప్రజల కోసం పనిచేసే భూక్యా వీరభద్రంను గెలిపించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ సభలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, కాసాని ఐలయ్య, ఐలూ జాతీయ నాయకులు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, పారుపల్లి ఝాన్సీ, మండల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, దొంతెబోయిన నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కుందనపు నరేంద్ర, యాసా నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాల్లో సిడిపివో ఆకస్మిత తనిఖీ

## విధుల పట్ల అంగన్వాడి ఉపాధ్యాయురాలు అలసత్వం

**కారేపల్లి రూరల్, నవంబర్ 10 (మనం న్యూస్);**విధుల పట్ల అంగన్వాడి ఉపాధ్యాయులు అలసత్వం ప్రదర్శిస్తున్నారనే గురువారం మనం న్యూస్ లో ప్రచురితమైన సంఘటన మరువక ముందే కొత్తూరు తండా అంగన్వాడి కేంద్రంలోని ఉపాధ్యాయురాలు ఇష్టం వచ్చిన రీతిలో విధులు నిర్వర్తించడం, ఈ విషయం స్వయంగా కారేపల్లి–కామేపల్లి సంయుక్త మండలాల ప్రాజెక్టు అధికారిని దయామని పరిశీలనలో వెలువడింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.విధుల పట్ల అంగన్వాడి ఉపాధ్యాయుల అలసత్వం అనే వార్త మనం న్యూస్ లో రావడంతో స్పందించిన సిడిపిఓ దయామని శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల తనిఖీని స్వయంగా చేపట్టారు. ఇందులో భాగంగా గాంధీనగర్ సెక్టార్ లోని కొత్తూరు తండాలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు.అ ంగన్వాడీ కేంద్రంలో కనీసం ఒక్కరు కూడా పిల్లలు లేకపోవడం, గర్భిణీ స్త్రీలు ఎవరు రాకున్నా వారికి రేషన్ ఇచ్చినట్లు ఉండటం విస్మయానికి గురిచేసింది. పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అందించాల్సిన గ్రుడ్లు 77 ఉండాల్సి ఉండగా 109 గ్రుడ్లు ఉండటం, పాలు 7.800 లీటర్లకు బదులుగా11 లీటర్లు ఉన్నాయి. స్టాక్ ఉండవలసిన దానికంటే ఎక్కువగా ఉందని ప్రశ్నించడంతో పొంతనలేని సమాధానాలు అంగన్వాడి టీచర్ మౌనిక చెప్పినట్లు పేర్కొన్నారు. అంగన్వాడి లెవెల్ మానిటరింగ్ కమిటీ రిజిస్టర్లు గత ఆరు నెలల నుంచి సరిగా రాయకపోవడం, అన్నింటికంటే ముఖ్యంగా ఉపాధ్యాయురాలు అని గుర్తించబడే యూనిఫామ్ సైతం లేకుండా రావడం జరిగిందని సిడిపివో వెల్లడించారు. ఈ విషయాలపై పూర్తిస్థాయి వివరణ ను తమకు తెలపాలనీ, లేనిచో వేటు తప్పదని హెచ్చరించారు. ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తేనే తప్ప అంగన్వాడి కేంద్రాలలో ఇలాంటి లోటుపాట్లను సరిదిద్దే అవకాశం ఉండదని స్థానికులు తెలిపారు. చాలా అంగన్వాడీ కేంద్రాలలో ఉపాధ్యాయులు సరిగా విధులను నిర్వర్తించకుండా సమయపాలన పాటించకుండా కేవలం పిల్లలను ఆడించడమే తమ బాధ్యతగా తీసుకుంటున్నారే తప్ప, వారి చదువులపై శ్రద్ధ పెట్టే విధంగా అక్షరభ్యాసం చేయించడం లేదనే వాదన బలంగా వినిపిస్తుండడంతో అంగన్వాడీ కేంద్రాలకు సైతం పిల్లలను పంపించడంలో తల్లిదండ్రులు అంత ఆసక్తిగా లేరనే విషయం రెండు రోజుల క్రితం పోలంపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రం వద్ద బహిరంగంగానే తల్లిదండ్రులు, గ్రామస్తులు పేర్కొన్నారు.



# మండల తెలుగుదేశం పార్టీవిస్తృత సమావేశం

**ఎర్రుపాలెం,నవంబర్10(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల దృశ్య మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షుడు రాజుపాలెం ఎంపీటీసీ దోమందుల సామేలు ఆధ్వర్యంలో జమలాపురం వాసిరెడ్డి కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయకపోవడంతో మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండల తెలుగుదేశం పార్టీ ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనే దానిపై ఈ సమావేశంలో నాయకులు విస్తృతంగా చర్చించారు.అందరూ నాయకులు తెలుగుదేశం పార్టీకి ఏ పార్టీ సముసితమైన గౌరవం, కార్యకర్తల అవసరాలను గుర్తించి పని చేస్తుందో వారికి మద్దతు ఇచ్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఏ పార్టీకి మద్దతు ఇచ్చేది మరొకసారి మండల పార్టీ సమావేశం జరుపుకొని కార్యాచరణ రూపొందించుకొని తెలియజేస్తామని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో సామినేని రామారావు, గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, గురజాల సత్యనారాయణ, అయ్యవారిగూడెం సర్పంచ్ గోసు రామారావు, బండారు అప్పారావు, వంకాయలపాటి జగన్, ఎర్రమల కిషోర్ రెడ్డి,చాట్ల బాబురావు,వరికోటి రవి, శీలం నాగిరెడ్డి,జవ్వాజి భాస్కర్ రావు,వేముల వెంకటేశ్వరరావు, నన్నపనేని రామారావు, వీరమాచనేని వెంకటకృష్ణారావు, పిన్నబోయిన రాజా,బోర్ర అనిల్,గంగవరపు కృష్ణారావు,బోజెండ్ల శ్రీనివాసరావు.కొర్లపాటి శ్రీనివాసరావు,బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, వేముల శ్రీనివాసరావు, కోగంటి నాగేశ్వరరావు, పూర్ణచంద్రారెడ్డి, దేవరకొండ మోహన్ రావు, షేక్ లాలు,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎరుపెక్కిన వైరా

## – కామ్రేడ్స్ లో నూతన ఉత్తేజం..నామినేషన్ ర్యాలీకి భారీగా తరలివచ్చిన ప్రజలు



**వైరా, నవంబర్ 10(మనం న్యూస్ ):** ఎవరినో గెలిపించడానికో, మరెవరినో ఓడించడానికో ఎన్నికల్లో సిపిఐ(ఎం) పోటీ చేయడం లేదని, వైరా గడ్డపై ఎర్రజెండా సత్తా చాటడం కోసం ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తున్నామని తమ్మినేని చేసిన ఉపన్యాసం కార్యకర్తలలో నూతన ఉత్తేజం, ఉత్సాహం నింపిందని సిపిఐ(ఎం) వైరా ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా వీరభద్రం అన్నారు . ఎన్నికల సమరంలో ఎర్ర జెండ సత్త చాటాలని సిపిఐ(ఎం) కార్యకర్తలు నయా జోష్ తో వైరా పట్టణంలో భారీగా నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. సిపిఐ(ఎం) వైరా ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా వీరభద్రం నామినేషన్ ర్యాలీకి శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని వైరా, కొణిజర్ల, ఎన్కూర్, కారేపల్లి జూలూరుపాడు మండలాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. వైరా పట్టణంలో బహిరంగ సభ నిర్వహించిన అనంతరం బారీ ప్రదర్శన నిర్వహించారు. గిరిజన ఎన్నికల సమరంలో ఎర్ర జెండ సత్త చాటాలని సిపిఐ(ఎం) కార్యకర్తలు నయా జోష్ తో వైరా పట్టణంలో భారీగా నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. నృత్యాలు, మహిళల కోలాటం, డప్పు దళం డాన్స్ లతో కార్యకర్తలు ఉత్సాహంగా పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. చిన్న, పెద్ద ఆడ మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరు అరుణ పతాకాన్ని చేతపట్టి సిపిఎం అభ్యర్థులను గెలిపించండి అంటూ ప్రదర్శనలో పాల్గొన్నారు.ఎక్కవ సంఖ్యలో ప్రజలు, పార్టీ అభిమానులు తరలిరావడంతో ఎరుపెక్కిన సూర్యుడు లా ఎర్రధనం తో వైరా నిండిపోయింది. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో వైరా గడ్డపై సిపిఐ(ఎం) తన సత్తా చాటే అవకాశాలు దీంతో స్పష్టంగా కనిపిస్తున్నాయి అని కొందరు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సంభాని కాదు... పార్టీయే ముఖ్యం

## .. సొంత ఖర్చులతో 15 ఏళ్లుగా సంభానితోనే ఉన్నాం
## ... కాంగ్రెస్ అభ్యర్థి గెలిపే మా లక్ష్యం
## ..కాంగ్రెస్ నాయకులు జిల్లెళ్ళ కృష్ణారెడ్డి, మర్శకట్ల బాలరాజు

కల్లూరు నవంబర్ 10 (సూర్య న్యూస్): రిజర్వేషన్ల విభజనలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా 15 సంవత్సరాల క్రితం అడుగుపెట్టిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ నాయకత్వంలోనే పైసా ఆశించకుండా పనిచేశామని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావడం వల్లే ఆదరించామని మండల కేంద్రంలో లక్కినేని రమేష్ గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంభాని వర్గీయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం టిక్కెట్టు ఇవ్వలేదని నేపంతో 50 ఏళ్ల సీనియార్టీని వదులుకొని బిఆర్ఎస్ లో చేరడం దురదృష్టకరమన్నారు. అధిష్టానంతో కొట్లాడైనా తమకు సముచితమైన గౌరవం దక్కేలా పనిచేసుకుంటే బాగుండేదేమోనని అన్నారు. గాంధీ భవనంలో పిసీసీ అధ్యక్షుడుతో సమానంగా ప్రత్యేక ఛాంబర్ ఇచ్చి సీనియారిటీకి గౌరవం ఇచ్చిన కాంగ్రెస్ ను వదిలేయడం బాధాకరమన్నారు. సంబాని చంద్రశేఖర్ పార్టీని వదిలేసి వెళ్లిన ఆయన అనుచరులుగా ఉన్న మేము మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నున్నరామకృష్ణ, కొత్తూరు ప్రభాకర్ రావు, పసుమర్తి చందర్రావు, జిల్లా చేపల సొసైటీ మాజీ అధ్యక్షులు మర్సకట్ల బాలరాజు ,మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల కృష్ణారెడ్డి,బొడ్డు కృష్ణ, జినుగు భాస్కర్ రావు, బాబూసేన్, సత్యంబాబు, భూక్య శివకుమార్ ,కృష్ణ, దామల రాజు, లక్కినేని రమేష్, ప్రభాకర్ చౌదరి,దారా రంగా(కాంగ్రెస్ రంగ) కోలా కృష్ణయ్య( ఘని), నోటి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎస్ కే బాజీ, పాపబత్తిని నగేష్, ఉబ్బన శ్రీనివాసరావు, నల్లగట్ల కిషోర్, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# పొదెం వీరయ్యకు పెరుగుతున్న ప్రజాదరణ



**చేరికలతో జోష్ మీద ఉన్న నాయకత్వం**
**4వసారి గెలిచేందుకు వ్యూహం రచిస్తున్న ఎమ్మెల్యే**
**రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న ధీమా**
**జలగం వెంగళరావుని మరొకసారి గుర్తు చేస్తానంటున్న ఎంఎల్ఏ**



**భద్రాచలం, నవంబర్ 10(మనం న్యూస్):** భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య కు రోజురోజుకూ ప్రజల్లో ప్రజాదరణ పెరుగుతోంది. గత ఐదు రోజులుగా అన్ని పార్టీల నుంచి భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయి. చేరికలతో నాయకత్వం మంచి జోష్ మీద ఉంది. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంకుతో పాటు, ఇటీవల పార్టీలో చేరుతున్న వారి సంఖ్య కూడా గణనీయంగా పెరగటం ఆ పార్టీ శ్రేణులను గెలుపు దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

భద్రాచలం వ్యాప్తంగా పొదెం వీరయ్య మంచి పేరే ఉంది. భద్రాచలం పట్టణంలో కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయ ప్రలోబాలకు గురి చేసినా.. తనను నమ్మి గెలిపించిన ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీని వీడని పొదెం వీరయ్యకు కాంగ్రెస్ అధిష్టానం సముచిత స్థానం కల్పించింది. ఏ ఐ సి సి మెంబెర్, పి.సి.సి ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షులుగా పదవులు కట్టబెట్టింది. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి హోదాలో కేసీర్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా వెరవేర్చక పోవడంతో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ బిఆర్ ఎస్ పార్టీని వీడీ కాంగ్రెస్లో చేరారు. భద్రాచలం నియోజకవర్గంలో బాలసానికి మంచి పట్టు ఉంది. గెలుపే ధ్యేయంగా బాలసాని ప్రత్యేక వ్యూహం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికీ తన అనుచరులు అందరు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరయ్యను ప్రజలు ఆశీర్వదిస్తే మంత్రి పదవి వస్తుందని, తద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నీతి నిజాయుతీకి పట్టం కట్టాలని ఆయన కోరుకున్నారు. వర్గాలను ప్రోత్సహించకుండా, పార్టీలకు అతీతంగా పనిచేస్తూ ప్రజలకు దగ్గర అయిన వీరయ్యకు అధిష్టానం దగ్గర మంచి పేరుంది.

**– ఆరు గ్యారంటీలకు ఆకర్షతులు అవుతున్న ప్రజలు.......**




కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన ఆరు గ్యారంటీలతో ప్రజలు ఆకర్షితులవుతున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రు. 2500, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణ గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు ప్రతి యేటా రు. 15000, వ్యవసాయ 2000, వరి పంటకు రు.500 లోవెన్, ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రు. గి లక్షలు నగదు, 2003. గ ఇంటి స్థలం, యువ వికాసం: పథకం ద్వారా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాలలు, చేయూత పథకం ద్వారా వృద్ధులు, వికలాం గులు, ఒంటరి మహిళలకు రు.4 వేలు సించన్, రు.10) లక్షలు రాజేవ్ ఆరోగ్యశ్రీ భీమా కల్పిస్తామని ప్రకటించడంతో ప్రజలలో ఆలోచన కలిగింది. ఆరు గ్యారెంటీలతోపాటు భద్రాచలం నియోజకవర్గం లో ఉన్న తాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయం, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య వైద్యం ప్రతి గ్రామాలకు అందే విధంగా కృషి చేస్తానని ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిన మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ని మరొకసారి జిల్లా ప్రజలందరూ గుర్తు చేసుకునేలాగా అభివృద్ధి చేస్తానని పొదెం వీరయ్య ప్రజలకు హామీ ఇస్తున్నారు. భద్రాచలం కేంద్రంగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని, ఆ సభకు రేవంత్ రెడ్డి, భట్టి లతో పాటు తుమ్మల, పొంగులేటి ని ఆహ్వానించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రాచలం నుండి వాజేడు వరకు రోడ్ షో నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్ పై నమ్మకంతో రోజు రోజుకూ కాంగ్రెస్ పార్టీకి వివిధ రాజకీయ పార్టీలనుండి వలసలు పెరుగుతున్నాయి. ఇప్పటికే వెంకటాపురం. మండలంలో అనేకమంది బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు బాలసాని సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. సిపిఐ నుండి సీనియర్ నాయకులు తమ్మిళ్ళ వెంకటేశ్వరావు, కుంజ శ్రీనివాసరావు భద్రాచలం మాజీ సర్పంచ్ భూక్య శ్వేత, గుండు ప్రదీప్, చర్ల మండలానికి చెందిన పరుచూరి రవికుమార్, మాజీ వైస్ ఎం పి పి ఉండి మణి, వేణు తో పాటు దాదాపు 500 మందికి పైగా కాంగ్రెస్ లోకి వలస వచ్చారు. త్వరలోనే మరికొందరు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

# అభివృద్ధి చేసింది ఒకరు ... చెప్పుకునేది ఒకరు

– కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు
– అభివృద్ధి చేసిన నన్ను ప్రజలు పిలిస్తే వచ్చానని వెల్లడి




**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 10 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది ఒకరైతే నేనే అభివృద్ధి చేశానని మరొకరు చెప్పుకుంటున్నారని కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే, దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం జలగం వెంగళరావు తనయుడు జలగం వెంకట్రావు మీడియా సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గానికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అనంతరం మీడియా పాయింట్లో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి విషయంలో ప్రతి రూపాయి లెక్కతో సహా తన దగ్గర ఉన్నాయని, గడచిన పది సంవత్సరాల నుండి తన హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, తన అనంతరం జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపైనే కొత్తగూడెం ఎన్నికల ప్రచారం ఉండబోతుందని స్పష్టం చేశారు. గడచిన ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల ప్రచారంలో పలు వింతలు చోటు చేసుకోనున్నాయని జలగం వెంకట్రావు స్పష్టం చేశారు. ఇక్కడ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పరమావధిగా పనిచేసిన ఎమ్మెల్యే ఒకడైతే ఇంకొకడు నేనే అభివృద్ధి చేశాను అనడం అనేది ప్రధానమైన ప్రచార అంశంగా నిలవబోతోందని జలగం వెంకట్రావు స్పష్టం చేశారు.

**వనమాతో ఢీకొంటున్న జలగం**

కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే, గత ఎన్నికలలో టిఆర్ఎస్ టికెట్ పై స్వల్ప తేడాతో ఓటమి చవిచూసిన జలగం వెంకటరావు, మహాకూటమి అభ్యర్థిగా, కాంగ్రెస్లో గెలిచి పార్టీ మారి ప్రస్తుతం బిఆర్ఎస్ అభ్యర్థిగా ఉన్న వనమా వెంకటేశ్వరరావుతో ఢీకొంటున్నారు. ఈ నేపథ్యంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై లెక్కలతో సహా తన ప్రచారంలో ప్రధాన అజెండాగా ఉంటుందనే అంశాన్ని జలగ వెంకట్రావు లేవనెత్తడం గమనార్హం. ఎవరైనా ప్రజాప్రతినిధి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన తర్వాత, తనకున్న నిర్ణీత సమయంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు వెచ్చించి ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తారు. ఈ నేపథ్యంలో తను ఎమ్మెల్యేగా ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో తాను ప్రభుత్వం నుండి మంజూరు చేయించిన నిధులపై లెక్కలతో సహా ఈ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అజెండాగా ఉంటుందని అంశాన్ని జలగం వెంకట్రావు చెప్పడం నియోజకవర్గం ప్రజలలో చర్చనీశంగా ఉంది. కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు అసలు పోటీ చేస్తారా? చేయరా? అనే అంశం గురువారం అర్ధరాత్రి వరకు గుంభనంగానే ఉంది. ఆయన ఒకవేళ పోటీ చేస్తే ఏ పార్టీ నుంచి చేస్తారు? ఏ పార్టీ నుంచి టికెట్ సంపాదిస్తారు ? అనే విషయాలన్నీ చాలా గోప్యంగా ఉన్నాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో జలగం వెంకట్రావు తప్పకుండా ఇండిపెండెంట్గా అయినా పోటీ చేస్తారని, ఆయన వర్గీయులు కాకుండా ఎక్కువ శాతం ప్రజలు నమ్మిన సందర్భంలో, గురువారం రాత్రి ఆయన కొత్తగూడెంలోని తన నివాసానికి చేరుకున్నారని సమాచారం అందుకున్న ఆయన అభిమానులు కార్యకర్తలు వేలాదిమందిగా ఆయన నివాసానికి చేరుకున్నారు. శుక్రవారం ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా, సాదాసీదాగా వచ్చి కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయంలో నామినేషన్ వేయడం గమనార్హం.



## మంత్రి పువ్వాడ నామినేషన్ దాఖలు

### పలు దేవాలయాల్లో పూజలు

**ఖమ్మం, నవంబర్ 10(మనం బ్యూరో):** ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభికి నామినేషన్ పత్రాలను అందచేశారు. ఆయన వెంట ఎంపీ నామ నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య తదితరులు ఉన్నారు.

**పలు దేవాలయాల్లో పూజలు**

నామినేషన్ కార్యక్రమానికి వెళ్తూ వివిధ దేవాలయాల్లో నామినేషన్ పత్రాలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దంపతులు పూజ చేయించారు. వీడివోస్ కాలనిలోని శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం, ఎన్ఎస్పి క్యాంపులోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి దేవాలయం, ఎన్ఎస్టి రోడ్ లోని స్తంబాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయం, త్రీ టౌన్ లోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం, తుమ్మలగడ్డ లోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

# అభివృద్ధిని సాదుకుంటారా.. సంపుకుంటారా..

## కెవి బంజరలో పువ్వాడ అజయ్ కుమార్



**రఘునాథపాలెం, నవంబర్ 10(మనం న్యూస్):** ఈ ఎన్నికల్లో మండల అభివృద్ధిని సాదుకుంటారా.. సంపుకుంటారా అని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గ్రామస్తులనుద్దేశించి పేర్కొన్నారు. శుక్రవారం నామినేషన్ అనంతరం తొలి ప్రచారం ను రఘునాథపాలెం మండలం కెవి బంజర గ్రామంలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. మీ ఆశీర్వాదంతో రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచానని, రెండు సార్లు ఎన్నికల ప్రచారం ఇక్కడి నుండే మొదలు పెట్టానని అన్నారు. ఇక్కడి నుండి ప్రచారం మొదలు పెడితే గెలుపు తథ్యం అని, ఇది ఆనవాయితీగా మారిపోయిందని అన్నారు. గెలిచిన రెండు సార్లు మీకోసమే పని చేసిన, కూలీ లాగా పని చేసి పెట్టిన, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మండలాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలిపానని అన్నారు. ప్రతి గ్రామంలో మట్టి రోడ్లు లేకుండా అన్ని సీసీ రోడ్లుగా మార్చానని గుర్తు చేశారు. రఘునాథపాలెం మండలంలో ఒక్క పని అన్నా చేశావా .. పైగా అంతా నేనే చేశానని కోతలు కొస్తున్నవ్.. ఇదెక్కడి న్యాయం .. ప్రజలు గమనించాలని తుమ్మలనుద్ధేశించి అన్నారు .సత్తుపల్లిలో చెల్లని రూపాయి ఖమ్మం వచ్చింది.. ఖమ్మంలో చెల్లలేదని పాలేరు పోయింది.. పాలేరులో కూడా చెల్లకపోతే మళ్ళీ ఖమ్మం వచ్చింది.. ఈ సారి శాశ్వతంగా ఖమ్మం జిల్లా నుండి తరిమికొడతామన్నారు. 24గంటలు మీకు అందుబాటులో ఉన్నాం.. మీరు అడిగిన పనులన్నీ చేసిపెట్టిన.. ఇపుడు నన్ను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. ప్రతి గ్రామంలో రైతు బంధు, రైతు బీమా, పోడు భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత మన బిఆర్ఎస్ ప్రభుత్వం కే దక్కుతుందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి మీ గ్రామాలను మీరే పరిపాలించే విధంగా అవకాశం కల్పించామన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధిని కొనసాగించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# 9, 10 డివిజన్లలో తుమ్మల ప్రచారం...



**ఖమ్మం, నవంబర్ 10(మనం న్యూస్ ):**శనివారం ఉదయం స్థానిక 9,10 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ భారత దేశాన్ని అత్యున్నత స్థానంలో వుంచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ,తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను మోసం చేసిన చరిత్ర కేసీఅర్‌దని అన్నారు. నలబై సంవత్సరాల రాజకీయ జీవితంలో నేను ఎవరిని బెదిరించింది లేదని, ఈనాడు ఖమ్మంలో అడుగడుగునా బెదిరింపులు, భూ కబ్జాలు, చివరకి గంజాయి మాఫియాను కూడా తయారు చేసిన నీచమైన రాజకీయాలకు తెగబడ్డారని అన్నారు. డాక్టర్ల భూములను నుండి మొదలు సామాన్యులు భూములను, ఆఖరికి శ్మశానాలను కూడా వదిలి పెట్టకుండా కబ్జాలు చేసిన దుర్మార్గులను ఖమ్మం పట్టణం మీదకు వదిలి సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నారని అన్నారు. నిన్న అయనేదో ప్రగల్భాలు పలుకుతున్నాడు. పాలేరు లో చెల్లని రూపాయి ఖమ్మంలో చెల్లుతుందా అని..నువ్వు చెల్లని రెండువేల రూపాయల నోట్ లాంటోడివని, నేను డాలర్ లాంటోన్ని ఏ దేశం పోయినా చెల్లుతుందని, ఈ జిల్లాల్లో ఎక్కడ నుండైనా పోటీ చేసి గెలిచే సత్తా నాకుందని అన్నారు. నువ్వు మాత్రం ఖమ్మం దాటితే ఎవడివో ఎవరికి తెలియదని యెద్దేవా చేశారు. నేనెక్కడ ఆయన లాగా కుల సంఘాల్లో, మత సంఘాల్లో వేలుపెట్టి వారిని విడగొట్టి పాలించిన చరిత్ర నాకు లేదని అన్నారు. అంతే కాకుండా నేను ఎక్కడ పోటీ చేసి గెలిచిన ఖమ్మం నగరాన్ని మరిచి పోలేదని ఖమ్మం నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు...రాబోయే ఎన్నికల్లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ప్రవేశ పెట్టిన ఎన్నికల మేనీపేస్టో లోని అరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా వుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్,9,10 డివిజన్ల కార్పొరేటర్లు చావా నారాయణ రావు,జాన్ భీ నాగులుమీరా, ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డెంగ్యూని నియంత్రించేందుకు చర్యలు : కలెక్టర్

**ఖమ్మం, నవంబర్ 10(మనం బ్యూరో):** పరీక్షలు పెంచి, డెంగ్యూ నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం అధికారులతో డెంగ్యూ నియంత్రణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో జనవరి, 2023 నుండి ఇప్పటి వరకు 456 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదైనట్లు, గత రెండు వారాల్లో 26 కేసులు నమోదైనట్లు తెలిపారు. డెంగ్యూ పాజిటివ్ కేసుల పాజిటివ్ వచ్చిన వారికి చికిత్స అందించి, ఆ కేసు ఇంటి లోపల, బయట, పరిసరాల్లో పైరిత్రం పిచికారీ చేయించి, వ్యాధి ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. పాజిటివ్ వచ్చిన వారి చుట్టుప్రక్కల ఇంటింటికి సర్వే చేసి శాంపిల్స్ సేకరించి లక్షణాలను గుర్తించేందుకు పరీక్షలు చేయాలని, తద్వారా డెంగ్యూకి గురైన ఇంటితో పాటు చుట్టూ ప్రక్కల ఇళ్లల్లో కూడా వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పాజిటివ్ ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. దోమల నియంత్రణతో వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన తెలిపారు. డ్రై డే పాటించాలని, ఆ రోజుల్లో ఇల్లు, ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, ఇంటిలో ఉన్న నీటి తొట్టెలు, సిమెంట్ కుండీలు, డ్రమ్ములలో ఉన్న నీటిని మొత్తం పారబోసి, శుభ్రంగా కడిగి, ఆరబెట్టినా తరవాత నీరు నింపుకోవాలన్నారు. దీనివల్ల ఈడిస్ దోమ జీవిత చక్రానికి అంతరాయం ఏర్పడి, లార్వాలు అంతరిస్తాయన్నారు. ఫాగింగ్ చేయాలని, ఫీవర్ సర్వే చేపట్టాలని ఆయన తెలిపారు. దోమల నియంత్రణలో ప్రజలు పాలుపంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి, నీరు నిల్వ కాకుండా చూడాలన్నారు. దోమల నివారణకు యాంటీ లార్వా కార్యాచరణ చేయాలని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని, ఫాగింగ్ నిర్వహించడం ద్వారా దోమల వృద్ధిని కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఫాగింగ్ చేపట్టాలన్నారు. హోటళ్లు, వీధి వ్యాపారులు, పానిపూరి అమ్మేవారు, ఆహార తయారీ, వడ్డింపు చేసే వారందరికీ టైఫాయిడ్ పరీక్షలు చేయాలన్నారు. ప్రయివేటు ఆస్పత్రులపై సర్వైలెన్స్ పెంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జెడ్పి సిపిఓ వి.వి. అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి సైదులు, డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు, అధికారులు పాల్గొన్నారు.

# 58 వ డివిజన్ లో జోరుగాకాంగ్రెస్ పార్టీ శ్రేణుల ప్రచారం

ఖమ్మం, నవంబర్ 10(మనం బ్యూరో)ః ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్ రాపర్తి నగర్ లో పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి తిరుగుతూ డప్పు వాయిద్యంతోజోరుగా ప్రచారం చేపట్టారు. డివిజన్ లోనిఓటర్ లకు గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గూర్చి,ప్రస్తుత అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి వివరిస్తూ ప్రచారంలో జోష్ పెంచారు.ఈ ప్రచారంలో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ 6 స్కిం ల గూర్చి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ తోటకూరి శివయ్య,బూత్ కమిటీ నాయకులుకొప్పుల చంద్రశేఖర్,ఉపేందర్ రెడ్డి,ఎస్.వి.చారి, వాలబోయిన వెంకటేశ్వర్లు,నల్లమల్ల వేణు,భట్టు గోపి,హనుమంతు,కరీంసా,బుర్రి వెంకటేశ్వర్లు,రామాచారి,ఏటూకూరి రాజేంద్రప్రసాద్,ఆశయ్య,శ్రీకాంత్, బేబీ,కరాటే వేణు,జగన్,సుధాకర్,సాయి,స్వర్ణ గణేష్ పాల్గొన్నారు.

# క్రిష్టియన్, మైనార్టీల సమస్యలను పరిష్కరిస్తా : తుమ్మల

**ఖమ్మం, నవంబర్ 10(మనం న్యూస్):** శనివారం స్థానిక యస్సార్ కన్వెన్షన్ సెంటర్లో రఘునాథ పాలెం మండలం ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన దైవ జనుల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రిష్టియన్, మైనారిటీలకు సంబందించిన అన్ని సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని, అంతే కాకుండా ఖమ్మంలో జరుగుతున్న అరాచకపాలన అంతం కోసం దైవ జనులు ప్రార్థనలు చేయాలని అన్నారు. కొంత మంది దుర్మార్గుల చేత ఆక్రమణకు గురైన చర్చీల స్థలాలను తిరిగి వారికి చెందేలా చేస్తానని, ఫాస్టర్స్ కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్, సమాధుల తోటను నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్,తుంపాలా కృష్ణ మోహన్,గరికపాటి ఆంజనేయ ప్రసాద్,బి.ఆనందరావు,కొమ్ము బాబురావు,జగన్,గుర్రం యేసు రత్నం,ఇస్మాయిల్ తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి : మల్లిబాబు యాదవ్



**నేలకొండపల్లి, నవంబర్ 10(మనం న్యూస్):** శనివారం ఉదయం 11 గంటలకు కూసుమంచి బిఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగే పాలేరు నియోజకవర్గంస్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం గొర్రెల పెంపకం దారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గత ఎన్నికలలో మన యాదవ కురుమలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగకుండా గొర్రెలు మాత్రమే కాచుకుని బతకండని చెప్పి మన స్థాయిని ముఖ్యమంత్రి కేసీఆర్ దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిని కోటీశ్వరులు చేస్తానని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షలు ఇస్తానని, చదువుకున్న నిరుద్యోగ యువతకు పాడి పరిశ్రమ, గొర్రెల ఫామ్స్ పెట్టిస్తానని, ఉపాధి హామీ పథకం ద్వారా గొర్రెలకు షెడ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీకి డీడీలు కట్టించుకుని దాదాపు 18 నెలలు అయినప్పటికీ గొర్రెలు ఇవ్వలేదన్నారు. బీసీలలో అతిపెద్ద కులమైన యాదవ కురుమలని మభ్యపెడితే గతంలో లాగా మళ్లీ ఓట్లు వేస్తారని ఆశించిన కెసిఆర్ కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని తెలిపారు. మన యాదవ సమస్యల పరిష్కారానికి మేనిఫెస్టోలో ప్రకటించి అసెంబ్లీలో మన సమస్యల గురించి ప్రస్తావిస్తానని హామీ ఇచ్చిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనికె జానకిరామయ్య, మాజీ ఎంపీటీసీ చిలకల సీతారావమ్మ, మార్తి కోటి, బండి నాగలింగేశ్వరరావు ఎర్రబోయిన నరసయ్య గొలుసు పవన్, బోయిననవీన్, బమ్మిడి శ్రీనివాస్, సిద్దు యాదవ్ చిలకల భూషయ్య, చిలకల వెంకయ్య మన్నె రవి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్....2014కు ముందు నీ ఆర్థిక పరిస్థితేంటి..?

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత ప్రయాణం ఉంటుందని అన్నారు. మీ శ్రీనన్న గెలవాలంటే మీరందరూ హస్తం గుర్తుకు ఓటేయాలన్నారు. అక్రమంగా సంపాదించిన లక్ష కోట్ల డబ్బుల నుంచి అక్కడ రేవంత్ రెడ్డిని, ఇక్కడా నన్ను ఓడించడానికి రెండు వందల కోట్లు పంపాడు..మీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మీరందరూ హస్తం గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.

# కొత్తగూడెం అభివృద్ధి మాతోనే సాధ్యం

- జనసేన అభ్యర్థి లక్కినేని సురేందర్ రావు
- భారీ జన సందోహంతో నామినేషన్
- బిజెపి జనసేన కలయిక తెలంగాణలో సంచలనం సృష్టిస్తుంది





**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 10 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది కేవలం తమతోనే సాధ్యమని బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి లక్కినేని సురేందర్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో వేలాదిమంది బిజెపి జనసేన కార్యకర్తలతో ఊరేగింపుగా వచ్చి నామినేషన్ వేసిన అనంతరం మీడియా పాయింట్ లో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఇప్పటివరకు చాలామంది ఎమ్మెల్యేలు పనిచేశారని, గత రెండు పర్యాయాలలో పనిచేసిన ఎమ్మెల్యేలు ప్రస్తుతం పోటీ పడుతున్నారని, ఎవరి హయాంలోనైనా కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందింది అంటూ ఏమీ లేదని, అభివృద్ధి అంటే కొత్తగూడెం పట్టణం ఒకటే కాకుండా , కొత్తగూడెం నియోజకవర్గంలో ఇప్పటికీ ఏజెన్సీ ప్రాంతం లో ఉన్న గ్రామాలు ఎలాంటి మెరుగుకు, ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఈ సందర్భంగా లక్కినేని సురేందర్ గుర్తు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కు గ్రామాలుగా ఉన్న తిప్పగుట్ట లాంటి గ్రామాలు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోక దీనస్థితిలో ఉన్నాయని, పాల్వంచకు కూత వేటు దూరంలో ఉన్న పలు గ్రామాలు ఇప్పటికీ రహదారి మంచినీటి సౌకర్యం లేక విలవిలలాడుతున్నాయని ఈ సందర్భంగా లక్కినేని సురేందర్ గుర్తు చేశారు. బిజెపి జనసేన పార్టీలో కలయికతో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొత్త పుంతలు తొక్క పోతుందని, దాంతోపాటు, కొత్తగూడెం నియోజకవర్గం కూడా పట్టణంతో పాటు పట్టణానికి దీటుగా ఏజెన్సీ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిజెపి అభివృద్ధి మంత్రం, పవన్ కళ్యాణ్ భావజాలం కొత్తగూడెం నియోజకవర్గంలో యువతను ఆకర్షిస్తుందని, శుక్రవారం నామినేషన్ సందర్భంగా జనసేన కార్యకర్తలు బిజెపి నాయకులు, కార్యకర్తలు వేలాది మందిగా తరలిరావడం దీనికి నిదర్శనమని లక్కినేని సురేందర్ స్పష్టం చేశారు. కొత్తగూడెం ప్రజలు మూస పద్ధతి నుండి మార్పు కోరుకుంటున్నారని, ఈ మార్పుకు జనసేన తరపు నుండి తాను మొట్టమొదటిసారిగా ఇక్కడ నుండి పోటీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని సురేందర్ రావు తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లోని యువత మార్పును కోరుకుంటున్నారని, ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజలకు ఎన్నో సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ, భ్రష్టు పట్టిన రాజకీయాల నేపథ్యంలో పాలకులు, పాలకులకు వత్తాసు పలికే నాయకులు రాజ్యమేలుతున్నారని, జనసేన నేతృత్వంలో ఇలాంటి వ్యవస్థను సమూలంగా మార్చాలని సంకల్పంతో తాను ఎన్నికల్లో నిలబడ్డానని సురేందరరావు తెలిపారు. బిజెపి జనసేన కలయికతో కొత్తగూడెంలో నూతన అధ్యాయం ప్రారంభమైందని లక్కినేని రచ్చనించారు. పవన్ కళ్యాణ్ భావజాలంతో తాను ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని లక్కినేని తెలిపారు. లక్కినేని నామినేషన్ సందర్భంగా వేలాది మంది కార్యకర్తలు చుంచుపల్లి హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం వరకు వచ్చి లక్కినేని సురేందర్ తో నామినేషన్ దాఖలు చేయించారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం



**ఆళ్లపల్లి, నవంబర్ 10 (మనం న్యూస్) :** రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తప్పక గెలవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో ఇంటింటికి గడపగడపకి కాంగ్రెస్ పాదయాత్రతో ప్రచారం నిర్వహించరు. రాబోయేరోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే తెలంగాణ ప్రజానీకానికి అమలుచేయబోయే పలు అభివృది సంక్షేమ పథకాలకు ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయబోయే 6 పథకాలను ఇంటింటికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుందని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగుర వేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం రామ నరసయ్య, పడిగా సమ్మయ్య, తాళ్లపల్లి వెంకన్న, సుతారి కృష్ణ, పాయం సత్యనారాయణ, తాళ్లపల్లి చిరంజీవి, రణం శేఖర్, తాళ్లపల్లి రవి, తాళ్లపల్లి కృష్ణరి, కెక్కర్ల సునీత, ఫర్విన్, తెల్లం జాని, తాళ్లపల్లి ఎల్ల గౌడ్, గోగెల నారాయణ, సుతారి రామ్మూర్తి, మద్దెల సత్యం, ఇరుపరామయ్య, వెంకన్న, కొమరం నాగార్జున, కొమరం ఉదేశ్, పూనం నరేందర్, కొమరం వెంకట నరసయ్య, పునెం సతీష్, పునెం రమేష్, వగలబోయిన సతీష్, భద్రం స్వామి, నవజీవన్ స్వామి, పాయం నరసింహారావు స్వామి, కేసరి సంతోష్, దొడ్డి సాయి, దొడ్డి సంతోష్, పురుషోత్తం నవీన్, బందు శ్రీను, బందు శేఖర్, దొడ్డి కృష్ణ, బంధు రాములు, మండలం కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఇరుప నాగేష్, మర్కోడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేసరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన మండల టీడీపీ శ్రేణులు



**దమ్మపేట, నవంబర్ 10 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కట్రం స్వామి దొర అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణ కు మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయనైనది ఈ కార్యక్రమంలోఎండి వలి పాషా మండల పార్టీ అధ్యక్షులు మండల తెలుగుదేశం నాయకులు రాయల సూరిబాబు గడ్డిపాటి సత్యం సొసైటీ డైరెక్టర్లు నందమూరి నాగు కట్టం ఎర్రప్ప వార్డ్ మెంబర్ ఊకే కుమారి పల్లెలా గాంధీ వెంబడి చెన్నారావు రమేష్ డాక్టర్ రాము పుష్పారావు డాక్టర్ గౌస్ ఉద్దీన్ పైడి ప్రసాదు సరమల శీను సోనో నాగేంద్రరావు నాయుడు సుబ్బారావు నాయుడు వీరస్వామి నాయుడు బాబురావు ఎస్ కే మౌలాలి, కౌలూరి రవి పారుపల్లి భద్రం కనితి లక్ష్మణరావు రామారావు దారిపోయిన బాబు సన్నం శ్రీను గంటా కిరణ్ మహా లక్ష్మయ్య నాయుడు తారక్ బంధం శ్రీనివాసరావు సబ్జా రామస్వామి రాంబాబు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెరగడానికి కృషి చేస్తా

### ప్రధానోపాధ్యాయులు షేక్ మహమ్మద్ పాషా



**ఆళ్లపల్లి, నవంబర్ 10 (మనం న్యూస్) :** ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారికి అవసరమైన విద్యా సమగ్రిని అందిస్తూ ఉపాధ్యాయ వృత్తి లోకి అడుగుపెట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి సంవత్సర కాలంలో ఎక్కువ రోజులు పాఠశాలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు 500 రూపాయల నగదు పారితో అందించడం జరుగుతుందని ప్రకృతి ప్రేమికులు, ఫ్రుటేరియన్ ఎంపీపీ ఎస్ జాగారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ పాషా ఒక ప్రకటనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి లోకి రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మండల పరిధిలో ఉపాధ్యాయ వృత్తిలో సహకరించిన తోటి ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం బాబూలాల్ , పూర్వ హెచ్ఎం చిన్నే శ్వరరావు, గొల్లపల్లి నోడల్ ఆఫీసర్ శాంతారావు, 12 సంవత్సరాలుగా సహకరించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నాను అని పాషా అన్నారు.



# బిఆర్ఎస్‌కు రాజీనామా : కాంగ్రెస్ లో చేరిక

**దమ్మపేట, నవంబర్ 10 (మనం న్యూస్) :** దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు లింగాలపల్లి ఎంపీటీసీ మన్నెం అప్పారావు , గ్రామ కమిటీ అధ్యక్షులు పద్దం నరసింహారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి అశ్వరావుపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది జాయిన్ అయినా వారిలో వైస్ ప్రెసిడెంట్ సోయం రామచంద్ర రావు, మాజీ సర్పంచ్ నారపోగు నాగరాజు, వార్డు మెంబర్ వాడే నరసింహారావు, గ్రామ ఉపాధ్యక్షులు కిసరి మల్లికార్జున రావు, రవ్వ రాంబాబు, తదితరులు జాయిన్ అవ్వడం జరిగింది.

# ప్రభుత్వ భూమిలో గుట్టని మింగేసిన మట్టి మాఫియా



**బూర్గంపహాడ్, నవంబర్ 10 (మనంన్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీలో గల భాస్కర్ నగర్ లోని గుట్టను తవ్వేస్తున్నారు కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిలో గుట్టని మింగేసిన మట్టి మాఫియా.. మాకు ఎదురు లేదు మేము ఏమి చేసినా అధికార పార్టీ నాయకులు మాకు అండగా ఉన్నారు అని గ్రామస్తులను బెదిరించి జెసిబి లతో గుట్టను తవ్వేసి మట్టిని అక్రమ రవాణా చేస్తున్న ఈ మట్టి మాఫియా పై ప్రభుత్వ అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. అంతర్గత లోపాయి కారు ఒప్పందాలు ఏమిటి.. ఎవరైనా అధికారులకు సమాచారం ఇస్తే వారి పేర్లతో సహా మట్టి మాఫియా కు తెలియజేస్తున్నారు.. సమాచారం ఇచ్చిన వారిపై దాడులు చేయడానికి కూడా వెనకాడని మట్టి మాఫియా.. ఎన్నికల నిబంధనలు ఉన్నప్పటికీ ఈ మట్టి మాఫియా రెచ్చిపోయి మట్టి అక్రమ రవాణా యధావిధిగా సాగిస్తున్నారు. ఈ మట్టి మాఫియా పై గ్రామస్తులు కొందరు జిల్లా కలెక్టర్ తో పాటు ఎన్నికల అధికారి కూడా తెలియజేయడానికి సిద్ధమవుతున్నారని సమాచారం.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గట్టి చర్యలు తీసుకొని ఈ మట్టి అక్రమ రవాణాలను నిలిపివేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్..

బిఆర్ఎస్ పార్టీలో చేరిన మండల కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు

**చర్ల, నవంబర్ 10 : (మనం న్యూస్ ) :** చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హైదరాబాదులోని ప్రగతి భవన్ లో పార్లమెంట్ సభ్యులు గాయత్రి రవి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర పురపాలక శాఖ,ఐటీ మంత్రి కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబీ గూటికి చేరిన వారిలో జిల్లా కిసాన్ రైతు కన్వీనర్ ఇందల బుచ్చిబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అలవాల బాలు, సీనియర్ నాయకులు ఇందల రమేష్, చల్ల కోటి వాసు లు చేరారు. చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికిన కేటీఆర్. అనంతరం బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో కొందరు నాయకులు ఒంటెద్దు పోకడ వెళ్తున్నారని. పార్టీలో తాము చెప్పిందే వేదం అన్నట్లుగా నడుచుకుంటూ పార్టీ కోసం కష్టపడే కింది స్థాయి నాయకులను, కార్యకర్తలను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షు పదవిలో ఉన్న వ్యక్తి అందరిని కలుపుకొని పోకుండా కేవలం ఒక్క నాయకుడు మాట ప్రకారమే నడుచుకున్న వ్యక్తికి తిరిగి మళ్లీ అధ్యక్ష పదవి ఇవ్వడం ఇదేమిటని అడిగిన తమలాంటి వారి నోళ్లు ముగించటం నియంతృత్వం కాకుండా మరేమవుతుందని అన్నారు. ఇట్టి విషయాన్ని జిల్లా కాంగ్రెస్



అధ్యక్షుడు, ఎమ్మెల్యే పోదెం వీరయ్య దృష్టికి తీసుకొని వెళ్ళిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశామని. వివిధ హోదాల్లో ఉన్న తమకు సభలు, సమావేశాలు నిర్వహించే సమయంలో వేదిక మీదకు పిలవకపోవటం తమకు ఎంతగానో బాధించిందని నాయకులమైన తమకు పార్టీలో కనీస గౌరవం లేదని ఇంత కష్టపడిన తమలాంటి వారికి పార్టీలో ఏటువంటి గుర్తింపు లేదని అన్నారు. గతంలో తమను ఇబ్బందులకు గురి చేసిన వారికే ప్రాధాన్యం దక్కడం. కనీస గుర్తింపు లేని, ఇవ్వని నాయకులతో కలిసి పనిచేయటం ఇష్టం లేక కాంగ్రెస్ పార్టీ నుండి వైదొలుగుతున్నామని తెలిపారు.

# మచ్చులేని వ్యక్తి మెచ్చాని గెలిపించండి...

అశ్వరావుపేట బిఆర్ఎస్

పార్టీ ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ

**దమ్మపేట, నవంబర్ 10 ( మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో అశ్వరావుపేట నియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ విలేకర్ల సమావేశంలోమాట్లాడుతూ మచ్చులేని వ్యక్తి మెచ్చ నాగేశ్వరరావుని అలాంటి వ్యక్తిని తప్పనిసరిగా మంచి మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు అలాగే ఒకప్పుడు కరెంటు ఉంటే ఆశ్చర్యమని ఇప్పుడు పోతే ఆశ్చర్యమని 24 గంటలు కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఆయన అన్నారు అలాగే గతంలో రైతుబంధు లేదని రైతు బీమా లేదని కళ్యాణ లక్ష్మి లేదని ఇవన్నీ కేసీఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలని ఆయన తెలియజేశారు అలాగే మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగు చేయించడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులు పుష్కలంగా పంటలు పండిస్తున్నారని ఒకపక్క లిఫ్ట్ ఇరిగేషన్ ఒకపక్క ఐటి ఒకపక్క వ్యవసాయాన్ని సమానంగా చేస్తూ దేశానికి ఆదర్శంగా కేసీఆర్ నిలిచారని అలాగే గిరిజనులకు పొడుపట్టాలా సమస్య గత కొన్ని నీళ్లు గా ఉందని ఆ సమస్యను తీర్చిన ఘనత సీఎం కెసిఆర్ దేనని పట్టాలు ఇచ్చిన తెల్లారే రైతుబంధు బ్యాంకు ఖాతాలో పడి గిరిజనుల కుటుంబాల్లో వెలుగులు నింపారని ఆయన అన్నారు అలాగే ఒకప్పుడు ఈ ఏరియాలో గిరిజనులకు గిరిజనత రాలకు పచ్చగడ్డి వేస్తే బగ్గుమనే పరిస్థితి నుంచి రైతులు ఇప్పుడు పచ్చగా



ఏలాంటి వివాదాలు లేకుండా మంచిగా ఉన్నారు అంటే అది ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు వల్లె సాధ్యమైందని అలాంటి మంచి మనసున్న వ్యక్తిని తప్పనిసరిగా మరోసారి గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని లేని పక్షంలో వేరే ఎమ్మెల్యే ని గెలిపిస్తే రిమోట్ వేరే వాళ్ల చేతిలో ఉంటుందని అందుకే రిమోట్ ఎమ్మెల్యే కావాలో రియల్ ఎమ్మెల్యే కావాలి మీరే తెలుసుకోవాలని ఆయన అన్నారు మెచ్చ నాగేశ్వరరావు 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తున్నారని ఏ సర్వే నిర్వహించిన ఇదేవస్తుందని ఆయన అన్నారు అలాగే ఈనెల 13వ తారీకు దమ్మపేటలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిగా ప్రజలు తరలివస్తున్నారని ఈ సభను అందరూ జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు దొడ్డకుల రాజేశ్వరరావు రావు జోగేశ్వరరావు దారా మల్లికార్జునరావు బి ఆర్ ఎస్ కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి రావులపల్లి...!

**భద్రాచలం, నవంబర్ 10( మనం న్యూస్) :** భద్రాచలం సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు రావులపల్లి రాంప్రసాద్ బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది....? శుక్రవారం నాడు భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా రావులపల్లి కారుక్కేతున్నారు అనే ప్రచారం జోరుగా సాగుతుంది. భద్రాచలం నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలంగా ఉందంటే ,అది రావులపల్లి రాంప్రసాద్ నిర్వహించిన ఉద్యమాలు ,పోరాట ఫలితమే అని ప్రతి ఒక్కరు విశ్వసిస్తారు. భద్రాచలం నియోజకవర్గం లో ఏ పార్టీ అయినా గెలవాలంటే సిపిఐ మద్దతు ఉంటే చాలు అనే విధంగా తన రాజకీయ ప్రస్తావన కొనసాగుతున్న నేపథ్యంలో, రాంప్రసాద్ బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని వార్త కమ్యూనిస్టులు, సిపిఐ కార్యకర్తలను, ప్రజలను విస్మయనికి గురిచేసింది.



**కాంగ్రెస్, సిపిఐ పొత్తు విచ్చన్న దిశగా...?**

ఇటీవల కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ పొత్తు పెట్టుకొని ఎన్నికల బరిలో నిలిచింది. అందులో భాగంగానే కొత్తగూడెం అసెంబ్లీ సీటును సీపీఐకి కాంగ్రెస్ పార్టీ కేటాయించడం జరిగింది. ఇప్పుడు రావులపల్లి రాంప్రసాద్ బిఆర్ఎస్ పార్టీలోకి జాయిన్ అయితే తన అనుచర వర్గం కూడా బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవుతుంది. భద్రాచలం నియోజకవర్గంలో సిపిఐ పార్టీ తన ఉనికిని కోల్పోతుంది. ఎన్నికలకు కొన్ని రోజులు ఉండగా ఇలాంటి నిర్ణయం వెనుక మంత్రి హస్తం ఉన్నట్టు రాజకీయ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ హఠాత్తు పరిమాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, సిపిఐ మధ్య ఉన్న పొత్తు విచ్ఛన్నం అవుతుందని ప్రజలు భావిస్తున్నారు. రావులపల్లి రాంప్రసాదని కలిసిన బిఆర్ఎస్ నాయకులు భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ తాత మధు శుక్రవారం నాడు రావులపల్లి రాంప్రసాద్ కలిసి సన్మానించారు.

# వైఎస్ఆర్టిపిని వీడి బిఆర్ఎస్ లో చేరికలు

**భద్రాచలం, నవంబర్ 10 ( మనం న్యూస్ ) :** భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్ల వెంకట్రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ వైఎస్ఆర్సిటిపి భద్రాచలం డివిజన్ కోఆర్డినేటర్ వై ప్రభావతి అధ్యక్షతన వాజేడు మండలం పెద్ద గొల్లగూడెం గ్రామం, వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామాల నుండి మండల స్థాయి మహిళలు, పార్టీని వీడి ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి, ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన తెల్లం వెంకట్రావు విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో సంజీవ్ అట్టం, పాయం సుజాత , అనసూయ,రమాదేవి తదితరులు ఉన్నారు.



# ప్రచార కన్వీనర్ గా బొలిశెట్టి రంగారావు

**భద్రాచలం, నవంబర్ 10( మనం న్యూస్ ) :** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు నియోజకవర్గ పర్యటన ప్రచార కన్వీనర్ గా పార్టీ సీనియర్ నాయకులు బొల్లిశెట్టి రంగారావు ని నియమించడం జరిగింది.తాతా మధుసూదన్, ఎమ్మెల్సి, భద్రాచల నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



# కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 10 (మనంప్రతినిధి) :** టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ బిఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించిన ఎడవల్లి కృష్ణ, కాంగ్రెస్ సిపిఐ పొత్తులలో కొత్తగూడెం సీటు సిపిఐకు కేటాయించడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. రెండు రోజుల క్రితం పాల్వంచలోని తన స్వగృహంలో తన అనుచరులతో సమావేశమయ్యి, తన అనుచరుల నిర్ణయం మేరకు తన నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సిఎం కేసీఆర్ సమక్షంలో బి.అర్.యస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు . ఇదిలా ఉంచితే, ప్రస్తుత కొత్తగూడెం ఎంఎల్ఎ వనమా వెంకటేశ్వరరావు ఎడవల్లికి స్వయానా తోడల్లుడు. కానీ రాజకీయాల కారణంగా ఎవరికి వారే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఎడవల్లి బిఆర్ఎస్ గూటికి చేరడం, ఆయనతో ఆయన ప్రధాన అనుచరులుగా ఉన్నవారు బిఆర్ఎస్ లో చేరకపోవడం గమనార్హం. కొంతమంది ఆయన అనుచరులు మేము ఎడవల్లితో బిఆర్ఎస్ లో చేరడం లేదంటూ తెలిపారు. ఇందులో సీనియర్ కాంగ్రెస్ నేత బి బ్లాక్ అద్యక్షులు రాయల శాంతయ్య, బిసి సంఘం జిల్లా నాయకులు పల్లపు వెంకటేశ్వర్లు తెలిపారు. ఎడవల్లి కృష్ణ బిఆర్ఎస్ లో చేరిక ఎటు దారి తీస్తుందో వేచి చూడాలి.



# ప్రచారంలో గులాబీ జోరు



**ములకలపల్లి, నవంబర్ 10( మనం న్యూస్ ) :** అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ బిఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ములకలపల్లి మండలంలోని పొగళ్లపల్లి గ్రామంలో ప్రతి ఇంటింటికీ వెళ్లి పథకాలు, అభివృద్ధిని వివరించారు. మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో మెచ్చా నాగేశ్వరరావు నీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పాలకుర్తి ప్రసాద్, రాజారావు, శనగపాటి చంద్రరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పీల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలువురుకీ సాయం

**ములకలపల్లి, నవంబర్ 10 (మనం న్యూస్) :** అప్పీల్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మరియు సింగరేణిలో సూపర్డెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న శ్రీ గోళ్ళ రమేష్ శుక్రవారం ములకలపల్లి మండలంలోని కంపగూడెం, రంగాపురం,మూక మామిడి ఎస్సీ కాలనీ మరియు సాయిరాంపురం గ్రామాలను సందర్శించి ఆ గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంపగూడెం గ్రామంలోని అనేక గిరిజన కుటుంబాలకు సాగు భూమి ఉన్నప్పటికీ పాసుబుక్కులు రాక ధరణిలోని ఇబ్బందుల వల్ల మోటారు పంపులు కరెంట్ లైన్లు శాంక్షన్ కాకపోవడం వల్ల వ్యవసాయం చేసుకోవడం ఇబ్బందిగా మారిన విషయం గోళ్ళ రమేష్ దృష్టికి గ్రామ ప్రజలు తీసుకొచ్చారు. దానికి గోళ్ళ రమేష్ ఈ విషయాన్ని ఎమ్మెల్యేతోను ప్రభుత్వంతోనూ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ తోను మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



అదేవిధంగా రంగాపురం గ్రామంలో శ్రీ వీరభద్రరావు అనే వ్యక్తి కిడ్నీ మరియు ప్రేగు సంబంధిత వ్యాధితో బాధపడుతూ అనేక నెలలుగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని సహాయం చేస్తానని వాగ్దానం చేశారు. అదేవిధంగా సాయిరాంపురం గ్రామంలో పాపారావు అనే ఒక గిరిజన వ్యక్తి సుమారు ఏడు సంవత్సరాల క్రితం యాక్సిడెంట్లో కాలు పోగొట్టుకొని నడవలేక ఇంట్లోనే ఉంటున్న విషయాన్ని గోళ్ళ రమేష్ దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. ఆ వ్యక్తికి జైపూర్ కాలును అమర్చడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. భవిష్యత్తులో ఈ గ్రామాలన్నిటిలో కూడా అప్పీల్ యువసేన అనే కమిటీలను ఏర్పాటు చేసి వారి వారి సమస్యలను వారే పరిష్కరించుకునే విధంగా ప్రజలను చైతన్యవంతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రసాద్, గరిక యాదగిరి, శ్రీ నాగేశ్వరరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.





## ఓటు వేయుటకు పాగి వెంకన్న కళాజాత బృందం చే అవగాహన




**పాల్వంచ టౌన్, నవంబర్ 10 (మనం న్యూస్) :** పాల్వంచ మండలం రూరల్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలతో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీ శీలం శ్రీనివాసరావు నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పాగి వెంకన్న బృందంతో 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క యువతి యువకులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు, మిత్రులు శ్రేయోభిలాషులు అందరూ కూడా అధిక సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొని అధిక శాతం ఓటింగ్ ప్రక్రియ నమోదు అయ్యేవిధంగా చొరవ తీసుకోవాలని బృందం యొక్క ఆటపాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమము జరిగినది. ఓటును అందరూ వినియోగించుకోవాలని దుర్వినియోగం చేయరాదని మరియు ఎక్కడైనా అవకతవకలు జరిగితే సివిజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని భారత ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయాలని మరియు 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి చెప్పాలని ఓటర్లను చైతన్యవంతులను చేయడానికి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఫ్లెక్సీల రూపంలో విస్తృత ప్రచారం చేయుట జరిగినదని తెలపనైనది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై , చిన్నప్పయ్య జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని శ్రీమతి సులోచన రాణి గారు శ్రీ త్రినాధ రావు గారు స్వీప్ నోడల్ ఆఫీసర్ %ఔ% అప్పారావు గారు ఎంపీడీవో, బోగ్గ నారాయణ ఎంపీఓ బి అచ్చ ఎం.ఆర్.ఐ, ఏపీఓ, రంగా గారు పంచాయతీ కార్యదర్శులు లెక్చరర్స్ పాల్గొనడం జరిగినది.

## పార్టీ సభ్యత్వం లేని వారిని టిడిపి అని ప్రచారం చేయటం సిగ్గుచేటు

**భద్రాచలం, నవంబర్ 10( మనం న్యూస్ ) :** శాంతినగర్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా చేరికలు జరిగాయని టిఆర్ఎస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ చెప్పుకోవడం సిగ్గుచేటు అని టిడిపి పార్టీ హెచ్చరించింది . శుక్రవారం నాడు చేరిన నలుగురు ఐదుగురు మహిళలు పెద్దలు ఏ ఒక్కరికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం లేదు .వీళ్ళందరూ కూడా గత ఐదు సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు అని చెప్పుకుని,కొంతమంది తల్లిదండ్రులు కొంతమంది సతీమణులు ఏ ఒక్కరికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం లేదు.మేము తెలుగుదేశం పార్టీ అని చెప్పుకోవడం సిగ్గుచేటు. అక్కడున్న చోట మోట నాయకులకి ఎట్లాగో సిగ్గులేదు. కనీసం స్థానికులైనటువంటి టిఆర్ఎస్ అభ్యర్థి తెల్ల వెంకటరావు కైనా తెలియాలి కదా ఇలాంటి నీతిమాలిన రాజకీయాలు



చేయొద్దని టీఆర్ఎస్ అని చెప్పుకునే నాయకులకు భద్రాచల తెలుగుదేశం పార్టీ పార్టీ హెచ్చరిస్తూ ఖండిస్తున్నాం అని తెలుగుదేశం నాయకులు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## 5 నియోజకవర్గాలలో 136 మంది అభ్యర్థులు నామినేషన్లు

### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 10 (మనంప్రతినిధి) :** జిల్లాలో ఐదు నియోజకవర్గాలకు ఈ నెల 3వ తేదీ నుండి 10 వ తేదీ వరకు 136 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శాసనసభ ఎన్నికలకు శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసినట్లు ఆమె తెలిపారు. ఈ నెల మూడో తేదీ 10వ తేదీ వరకు (5వ తేదీ ఆదివారం ప్రభుత్వ) జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరణ జరిగినట్లు ఆమె చెప్పారు. పినపాకలో 25 మంది, ఇల్లందు లో 34 మంది, కొత్తగూడెం లో 36 మంది, అశ్వారావుపేట లో 23 మంది, భద్రాచలం లో 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు చెప్పారు. మొత్తం ఐదు నియోజకవర్గాలకు 136 మంది అభ్యర్థులు 211 సెట్లు నామినేషన్స్ వేసినట్లు చెప్పారు. ఈ నెల 13వ తేదీన నామినేషన్లు పరిశీలన ఉంటుందని, 15వ తేదీన నామినేషన్లు ఉపసంహరణ వుంటుందని, తదుపరి అదే రోజు అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన పోలింగ్ జరుగుతుందని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని ఆమె సూచించారు. నామినేషన్లు ప్రక్రియ ముగిసినందున ప్రచార కార్యక్రమాలపై పటిష్ట నిఘా కొనసాగించాలని చెప్పారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో నిరంతర పటిష్ట నిఘా ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై పటిష్ట పర్యవేక్షణ ఉండాలని, ఎక్కడైనా ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంగం నిబంధనలు మేరకు తగు చర్యలు చేపట్టాలని ఆయా నోడల్ అధికారులను ఆదేశించారు. మన లక్ష్యం ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని చెప్పారు. ఎన్నికలు నిర్వహణకు ప్రతి ఒక్కరూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆమె సూచించారు.

## పాత ఇంటిని జాకీలు పెట్టి నాలుగు అడుగులు పైకి లేపిన యజమాని

**చర్ల, నవంబర్ 10 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలో 45 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇల్లు రహదారి కంటే కిందకి ఉండడంతో ఇంటి యజమాని కొత్తగా ఆలోచించారు. భవనం చెక్కు చెదరకుండా, గోడలు బిటలు వాడకుండా, ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాలుగు అడుగుల మేర పైకి లేపారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ఆవుల సత్యనారాయణ 45 సంవత్సరాల క్రితం ఓ భవనాన్ని నిర్మించారు. నాటి నుంచి ఇంటి ముందు పాత రోడ్డు తీస్తూ కొత్త రోడ్డు నిర్మాణం పనులు ప్రభుత్వం చేస్తూ పోవడంతో తన ఇల్లు రోడ్డు కంటే కిందకు ఉండడంతో ఆవుల సత్యనారాయణ కుమారుడు శివప్రసాద్ కొత్తగా ఆలోచించారు.శివాజీ బిల్డింగ్ లిఫ్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తో తన ఇంటిని నాలుగు అడుగుల మేర పైకి లేపాలని కంపెనీని సంప్రదించారు. లిఫ్టింగ్ కంపెనీ వారు ఆ భవనాన్ని పరిశీలించి, పునాదులు, పుట్టింగ్స్ ను రసాయన పరీక్షకు పంపించి వాటి పటుత్వం నిర్ధారించుకున్నారు. అనంతరం భవనం కింద భాగంలో పిల్లర్లు కట్ చేసి జాకీలు బిగించి భవనాన్ని నెమ్మదిగా నాలుగు అడుగుల మేర పైకెత్తి జాకీలపై నిలిపారు. అనంతరం ప్రత్యేకంగా తెప్పించిన ఇటుకలతో దిగువన గోడలు నిర్మించి పిల్లర్లు జాయింట్ చేస్తున్నారు. ఈ ప్రక్రియ మొత్తం 40 రోజులు పడుతుందని. తాము భవనాన్ని 12 అడుగుల వరకు జాకీల ద్వారా పైకి లేపగలమని వాస్తు పరంగా భవనాన్ని జాకీల ద్వారా అటు ఇటు తిప్పగలమని జాకీల ద్వారా పైకి లేపే క్రమంలో ఇంటికి ఏదైనా ప్రమాదవశాత్తు జరిగితే కంపెనీ పూర్తి బాధ్యత వహిస్తుందని దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ పేపర్స్ ను ముందుగానే కంపెనీ ఇంటి యజమానితో రాయించుకోవడం జరుగుతుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. భవనం పైకి లేపేందుకు సుమారు 250 జాకీలు ఉపయోగించి నాలుగు అడుగుల మేర పైకి లేపడం జరిగిందని అన్నారు.



## రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలకు హరిపిరాల విద్యార్థులు ఎంపిక



**తొర్రూరు, నవంబర్ 10 (మనం న్యూస్):** మండలంలోని హరిపిరాల జడ్పీహెచ్ఎస్ పాఠశాల కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు, డ్రాయింగ్ టీచర్ నిమ్మల రవి లు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ లో కేంద్ర ఇందన వనరులు శాఖ (ఎన్ టి పి సి) ఆధ్వర్యంలో 'వీ ఆర్ ప్రూ – ప్లానెట్ పీపుల్', ... 'లైఫ్ -లైఫ్ స్టైల్ ఆఫ్ ఎన్విరాన్మెంట్' అనే అంశాలపై నిర్వహించిన పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు గ్రూప్– ఏ నుండి ఓ.మౌశిక్ (ఏడవ తరగతి), తోట మహేష్ (ఏడవ తరగతి), గ్రూప్ -బి నుండి తలారి మణికాంత్ (పదవ తరగతి), కుమ్మరి రాజు (పదవ తరగతి) విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ నెల 16న హైదరాబాద్ లో నిర్వహిచే రాష్ట్రస్థాయి చిత్రలేఖపోటిలో పాల్గొంటారని తెలిపారు. సుమారు 15 వేల పెయింటింగ్స్ లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థుల పెయింటింగ్స్ ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ టీచర్ నిమ్మల రవి ని, ఎంపికైన విధ్యార్థులను ఉపాద్యాయ బృదం, గ్రామస్తులు అభినందంచారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు ఎం.రవి, సుధాకరా చారి, మధుకర్ రాజేశ్వర్, కుమార్, సంపత్ కుమార్, శంకర్, తస్లీమా సుల్తానా, మహేందర్, సంపత్, చంద్ర ప్రకాష్, విజయలక్ష్మి, శ్రీనివాసులు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హరిప్రియ ప్రచార జోరు

**గార్ల, నవంబర్ 10 (మనం న్యూస్):** గార్ల మండలంలో ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే హరిప్రియ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నాడు గార్ల మండల పరిధిలోని సత్య నారాయణపురం, చిన్న కృష్ణాపురం, పెద్ద కిష్టాపురం, ముల్కనూరు గ్రామపంచాయతీలో ఆమె ప్రచారం జోరుగా నిర్వహించారు, ఈ సందర్భంగా పెద్ద కిష్టాపురంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే హరిప్రియకు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం హరిప్రియ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని బిఆర్ఎస్ పార్టీతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని కేసీఆర్ ప్రభుత్వం రైతుల పక్షపాతని అన్నారు.వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పెన్షన్ పెంపు , ఎకరానికి 16000 రూపాయల పెంపు, ప్రతి కుటుంబానికి 5 లక్షల ప్రమాద భీమా, 15 లక్షల పరిమితుతో ఆరోగ్య బీమా అందించినున్నట్లు తెలిపారు.ఈ ఒక్కసారి



ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తే రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఇల్లందు నియోజకవర్గాన్ని ప్రధమ స్థానంలో నిలిచేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జడ్పిచైర్పసన్ ఆంగోతు బిందు, ఎంపిపి మూడు శివాజీ చౌహాన్,గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్,ఎంపిటీసిల ఫోరం మండల అద్యక్షులు శీలంశెట్టి రమేష్, చిన్న కిష్టాపురం ఎంపిటీసి పరంగణి, కోఆప్షన్ సభ్యులు ఖధీర్ బాబా, గార్ల పట్టణ అద్యక్షులు గాజుల గణేష్ గ్రామ శాఖ అద్యక్ష కార్యదర్శి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలే ఎర్రబెల్లి గెలుపునకు నాంది

### 7వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు మన్నెం రాములు

**తొర్రూర్, నవంబర్ 10 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ఏడవ వార్డు బి.ఆర్.ఎస్ అధ్యక్షులు మనేం రాములు అన్నారు. శుక్రవారం టిఆర్ఎస్ ఏడవ వార్డు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏడవ వార్డులో గడపగడపకు తిరుగుతూ ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఏ గ్రామ ,తండాలకు పోయిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రజలందరూ మా దయాన్నని ప్రేమగా పిలుస్తూ మీకు మేము అండగా ఉంటామని భరోసా నిచ్చే ప్రజలను చూసిన ప్రతిపక్షాలు బెంబేలెత్తుతున్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధములుగా అభివృద్ధి చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు ను ప్రజలు ఆదరించి, అక్కున చేర్చుకొని అత్యధికంగా ఓట్లు వేసి గత సంవత్సరం కంటే ఎక్కువ మెజార్టీని అందించబోతున్నారని ఆయన తెలిపారు. వృద్ధులకు, వితంతువులు ,ఒంటరి మహిళలకు ,వికలాంగులకు దశలవారీగా పెన్షన్ అందించబోతున్నారని, అర్హులైన పేద కుటుంబాల మహిళలకు 3000 జీవనభృతి ,రైతుబంధు 16,000 పెంపు, అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూలు, అసైన్డ్ భూములపై



యాజమాన్య హక్కు, ఆరోగ్య భీమా పరిమితి 15 లక్షల పెంపు, పేద కుటుంబాలకు 400 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ , రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించబోతున్నామని, గృహలక్ష్మి, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ తదితర సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలందరికీ చేరవేస్తారని ప్రజలకు వారు వివరించారు. ప్రజలకు అభివృద్ధి చేసే నాయకుడు దయాకర్ రావు ను మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచారంలో ఏడో వార్డు ఇన్చార్జి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు పూలమ్మ నట్వర్.మాజీ కోఆప్షన్ సభ్యులు యాకూబ్ , బందు విజయ,యూత్ అధ్యక్షులు మాలిక్, గడ్డం గురువయ్య, మహేష్, శ్రీను, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే నాకు పరమావధి

- గెలిచినా,ఓడినా ఇక్కడే ఉంటా
- కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్



మరిపెడ మీడియా సమావేశంలో మాట్లాడుతున్న భూపాల్ నాయక్

**మరిపెడ, నవంబర్ 10 (మనం న్యూస్):** విలువగల రాజకీయాలే ప్రజాస్వామ్య పరిరక్షణకు మూలమని కిసాన్ పరివార్ అధినేత నూనావత్ భూపాల్ నాయక్ అన్నారు.మరిపెడలో స్వతంత్ర అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ కోసం చివరి వరకు పోరాడిన ఫలితం లేకపోవడంతో ఇండిపెండెంట్ గా బరిలో నిలిచానని వివరించారు. తాను ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని,అధికారం కోసం కాదని స్పష్టంచేశాడు.నియోజక వర్గంలో ప్రజలు తన సేవా కార్యక్రమాలను గమనిస్తూ అండగా ఉంటున్నారని తెలిపారు.తన నామినేషన్ సందర్భంగా అభిమానులు భారీగా తరలిరావడంతో ప్రతిపక్ష పార్టీల గుండెల్లో దడ మొదలైందని పేర్కొన్నారు. ఎన్నికలలో గెలుపోటములు సహజమని,చివరి వరకు ప్రజామోదంతో పోరాడుతానని పేర్కొన్నారు. డోర్నకల్లో గెలిచిన, ఓడినా తన సొంత అజెండా అమలు పరుస్తూ ఇక్కడి యువతకు మార్గదర్శిగా ఉంటానని హామీ ఇచ్చారు.ప్రజలు తనని ఆదరించాలని కోరాడు.ఈ కార్యక్రమంలో ఏడెల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ గుర్తింపు కార్డులను (ఎపిక్)

## నేరుగా ఇంటికి అందజేస్తున్నాం..

**జిల్లా కలెక్టర్ శశాంక**



**మహబూబాబాద్, నవంబర్ 10(మనం ప్రతినిధి):** జిల్లాలో నెల రోజుల్లోనే ఎపిక్ కార్డు లను జారీ చేయుటకు చర్యలు తీసుకోగా 53 వేల కార్డులను పోస్టల్ శాఖ ద్వారా నేరుగా ఇంటికే పంపిణీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. శుక్రవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో అఖిలపక్ష పార్టీ ప్రతినిధులకు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ తీరును జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వివరించారు.

నవంబర్ మూడో తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ల పర్వం నిర్విఘ్నంగా కొనసాగినట్లు తెలియజేశారు. 15వ తేదీన పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. ఓటర్లు తమకు ఓటర్ గుర్తింపు కార్డు లేకపోయినా ఓటు హక్కు కలిగి ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన 16 ఆధారాలలో ఏ ఒక్కటి అయిన వెంట తెచ్చుకుని ఓటు హక్కు విని యోగించుకోవచ్చునన్నారు. 11వ తేదీ నుండి ఓటర్ స్లిప్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నందున 14వ తేదీ నుండి ఇంటింటికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలలో పార్టీ ప్రతినిధులు సహకరించాలని అనుమతి లేనిదే కరపత్రాలు ముద్రించరాదని విజ్ఞప్తి చేశారు. కరపత్రాలకు ఆన్లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సువిధ యాప్ ద్వారా ప్రచార రథాలకు అనుమతులు తీసుకుంటున్నారని గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు చేయడం సబబు కాదని గడువు ముగిసే ఒకరోజు ముందుగానే ప్రచార రథాలు కొనసాగింపుకు అనుమతికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. నవంబర్ 30వ తేదీ పోలింగ్ ఉన్నందున గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు పార్టీ ప్రతినిధులు ఏజెంట్లను ముందుగానే గుర్తించి తమకు పేర్లను అందజేయాలని కోరారు. అలాగే కౌంటింగ్ లో కూడా ఏజెంట్ల పేర్లను ముందుగానే ఇవ్వాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై పార్టీ ప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలని ఏబిసిడి అని గుర్తింపు ఇవ్వడం జరిగిందని స్టిక్కర్ ఉన్న ఈవీఎంలు ఎన్నికలకు ఉప యోగించుకోవడం జరుగుతుందని సి డి ఈవీఎంలు ట్రైనింగ్ అవేర్నెస్ కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేను పక్కా లోకల్.. నన్ను ఆశీర్వదించండి

-నాయకుల ఐక్యమత్యమే మహాబలం...

-డోర్నకల్ బిఆర్‌యస్ అభ్యర్థి డి యస్ రెడ్యానాయక్.





**దంతాలపల్లి, నవంబర్ 10 (మనం న్యూస్) :** నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిందే నేను అని, ఎన్నికలలోవెనక ఓటు వేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా దంతాలపల్లి, కుమ్మరికుంట్ల,రెపోని, లక్ష్మీపురం, బీరిశెట్టి గూడెం, వల్యా తండా, దాట్ల లోఈసందర్భంగా దంతాలపల్లి మండలంలోని పలుగ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు విబేధాలు లేకుండా కలిసి ఐక్యమత్యం తో పనిచేసి ఈ ఎన్నికల్లో బారి మెజారిటీ తో గెలిపించాలని అన్నారు,నేను పక్కలోకల్ కూతవేటు దూరంలో ఉగ్గం పెల్లి లో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నానని అన్నారు,నేను నాన్ లోకల్ కాదని అన్నారు, ఓటు అడిగే హక్కు కేవలం నాకు, బిఆరెస్ పార్టీకే ఉందని అన్నారు. ఓటు వేసేటప్పుడు ఎవరు అందుబాటులో వుంటారో ఆలోచించి ఓటు వేయాలని అన్నారు.ఎవరికి వాళ్లే ముఖ్యమంత్రులని చెప్పుకునేవారు అభివృద్ధి చేయలేరని అన్నారు,రైతులకు మూడుగంటల కరెంట్ ఇవ్వాలని చెప్పినవారు కావాలా?, 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చేవాళ్ళు కావాలా అని రెడ్యా అన్నారు. ఇచ్చిన హామీ మేరకు చెరువుకు నీళ్లు తీసుకొని వచ్చే విదంగా చెక్ డ్యామ్ మంజూరు చేయిస్తానని ,తనకు పెద్దముప్పారం గ్రామం సెంటిమెంట్ అనీ, మొట్టమొదటగా ఇక్కడి నుంచి ప్రచారం ప్రారంభించానని, నియోజకవర్గంలో సరైన నాయకుడిని తాను మాత్రమే నని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో తో గెలిపించాలని రెడ్యానాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, రైతు మండల కో ఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపువేణు, పీ ఏ సి యస్ చైర్మెన్ సంపేట రాము, బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు కొమ్మినేని రవిందర్, ఎంపిటిసి పద్మ ,రెపోని సర్పంచ్లు శైలజ వెంకట్ రెడ్డి, గౌడ్, కుమ్మరికుంట్ల సర్పంచ్ అల్లం కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాములు, సోములు నాయక్, ఎంపీటీసీ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నాం

## కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, నవంబర్,10(మనం ప్రతినిధి):** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిర్వహణలో అధికారులను అప్రమత్తం చేస్తూ విధులను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక వివరించారు. శుక్రవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కార్యాలయ ఎన్నికల కంట్రోల్ రూమ్ను ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్, ఎన్నికల వ్యయ పరిశీలకులు బాబు రాయ, పోలీస్ ఎన్నికల అబ్జర్వర్ ఆకాష్ తోమర్ లతో జిల్లా ఎన్నికల అధికారి శశాంక సందర్శించి కంట్రోల్ రూమ్ పనితీరును వివరించి చెప్పారు అనంతరం జరిగిన సమావేశంలో ఎన్నికల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనితీరును వివరించారు. నిరంతరం 24 గంటలు పర్యవేక్షణలో సిబ్బంది ఉన్నారని విధులు కేటాయించడం జరిగిందన్నారు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ అప్రమత్తం చేస్తున్నామన్నారు. జిల్లాలో రెండు నియోజకవర్గాలు తమ పరిధిలో ఉన్నాయని 101 డోర్నకల్ నియోజకవర్గ కాగా మరొకట 102 మహబూబాబాద్ నియోజకవర్గంగా తెలియజేశారు ఈ రెండు నియోజకవర్గాలు షెడ్యూల్ ట్రైబ్స్ రిజర్వుడు క్యాటగిరీలో ఉన్నాయన్నారు. అలాగే జిల్లాలో 4,72,602 ఓటర్లు నమోదయి ఉన్నారన్నారు డోర్నకల్ నియోజకవర్గంలో 219263 మొహబ్బత్ నియోజకవర్గంలో 253339 ఓటర్ లు ఉన్నట్లు తెలియజేశారు. జిల్లాలో 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు దివ్యాంగులు 12 691 మందిని గుర్తించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని ఓటర్లు గుర్తించి 12 డి ఫారం అందించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల వద్ద కూడా దివ్యాంగులకు వీల్ చైర్ ఏర్పాటు ర్యాంపులు వంటివి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సి విజిల్ యాప్ ద్వారా 40 ఫిర్యాదుల స్వీకరించి 26 ఫిర్యాదుల పై చర్యలు తీసుకుంటున్నామన్నారు అలాగే సువిధ యాప్ లో నాలుగు అనుమతులకు గాను రెండు అనుమతించడం జరిగిందన్నారు అనంతరం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ వివరిస్తూ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గం లో ఉన్న 161 పోలింగ్ స్టేషన్లకు గాను 30 లోకేషన్లో ఉన్న 27 పోలింగ్ స్టేషన్లపై దృష్టి పెట్టామన్నారు అదేవిధంగా మహబూబాబాద్ లో 177 పోలింగ్ కేంద్రాలకు గాను 31 లొకేషన్ లలో ఉన్న 34 పోలింగ్ స్టేషన్ లపై నిగా పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్

**మహబూబాబాద్ నవంబర్ 10(మనం ప్రతినిధి):** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు జరిగే పోలింగ్ అయిన ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 101 డోర్నకల్ నియోజకవర్గం, 102 మహబూబాబాద్ నియోజకవర్గం లలో పోలైన ఓట్లను డిసెంబర్ మూడో తేదీన లెక్కింపుకు ప్రణాళిక బద్ధంగా పట్టిష్టమైన ఏర్పాట్లు చేపట్టేందుకు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల నుండి వచ్చే ఈవీఎంలు వీవి ప్యాట్ల తో వచ్చే వాహనాల రాకపోకలను బ్యాలెట్ బాక్సుల భద్రతతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు , సాధారణ ఓట్ల లెక్కింపు కు ఏర్పాట్లు, పోలింగ్ ఏజెంట్స్ కు ఏర్పాట్లు ఎలక్షన్ అబ్జర్వర్లు రిటర్నింగ్ అధికారులకు, సీసీ కెమెరా ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. అదేవిధంగా మీడియా సెంటర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని సెంటర్ లో డిస్ప్లే ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు సమాచారం డిపిఆర్ ఓ కు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పాత్రికేయుల కు ఎలాంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు కల్పించాలని డిపిఆర్ఓ ను ఆదేశించారు. కలెక్టరు వెంట అదనపు కలెక్టర్ డేవిడ్, డిఎస్పి సత్యనారాయణ, ఏడిఎస్-ఎల్ఆర్ నరసింహమూర్తి , మహబూబాబాద్, కురవి, నెల్లికుదురు తాసిల్దార్లు భగవాన్ రెడ్డి సునీల్ రెడ్డి రాజు, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి రెవెన్యూ పోలీస్ సర్వే శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 11వ వార్డులో ఎర్రబెల్లి గెలుపు కోసం

# ఇంటింట ప్రచారం



**తొర్రూర్, నవంబర్ 10 (మనం న్యూస్ ):** తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం మాజీ ఎంపీపీ కర్నే సోమయ్య,స్థానిక కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ ఎన్నికల హామీ పత్రాలను అందజేసి ఇంటింటా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఎర్రబెల్లి దయాకర్ రావుతోనే సాధ్యమన్నారు.రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మున్సిపాలిటీ అభివృద్ధికి వందల కోట్లు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్,నాయకులు యశ్వంత్,మండల సోమక్క,వెంకటయ్య,సతీష్,మడి పెద్ది సమ్మక్క,ఇండ్ల సమ్మక్క సైదమ్మ రెడబోయిన అరుణ, మధు, పద్మ, చింతల వెంకన్న, విక్రం, ప్రవీణ్, శోభన, చంద్రమూర్తి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరీక్ష కేంద్రాలను అనుమతి లేనిదే నడపరాదు

## జిల్లా వైద్యాధికారి అంబరీష



**తొర్రూరు నవంబర్ 10(మనం న్యూస్ ) :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కంటి పరీక్ష కేంద్రాలను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అంబారీష ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అంబారీష మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రాలను జిల్లాలో నమోదు చేసుకొని అర్హతకల నిపుణుల తో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ ఆసుపత్రులు పరీక్ష కేంద్రాలు స్కానింగ్ సెంటర్లు ఎవరు కూడ అనుమతులు లేకుండా నిర్వహించ కూడదని తెలిపారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం.




**మరిపెడ, నవంబర్ 10 (మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ స్థానానికి శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయం మూగిచేసరికి ఏడు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహారావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బానోతు లింగన్న బ్లూ ఇండియా పార్టీ, గుగులోతు రవీందర్ బహుజన ముక్తి పార్టీ, సోమన్న యుగ తులసి పార్టీ , ఇస్లావత్ రవీందర్ స్వతంత్ర అభ్యర్థి, నెహ్రూ నాయక్ స్వతంత్ర అభ్యర్థి, డాక్టర్ చారి ముంజాదార్ స్వతంత్ర అభ్యర్థి ,భూక్య మహేందర్ భారతి చైతన్య యోజన పార్టీ, నుండి నామినేషన్లు వేశారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎక్కువ నామినేషన్లు దాక్కులైనట్లు వారు తెలిపారు. 19 నామినేషన్లు మొత్తం వచ్చినట్లు వారు తెలిపారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం




**మరిపెడ, నవంబర్ 10(మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ స్థానానికి శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయం మూగిచేసరికి ఏడు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహారావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బానోతు లింగన్న బ్లూ ఇండియా పార్టీ, గుగులోతు రవీందర్ బహుజన ముక్తి పార్టీ, సోమన్న యుగ తులసి పార్టీ , ఇస్లావత్ రవీందర్ స్వతంత్ర అభ్యర్థి, నెహ్రూ నాయక్ స్వతంత్ర అభ్యర్థి, డాక్టర్ చారి ముంజాదార్ స్వతంత్ర అభ్యర్థి ,భూక్య మహేందర్ భారతి చైతన్య యోజన పార్టీ, నుండి నామినేషన్లు వేశారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎక్కువ నామినేషన్లు దాఖ్కలైనట్లు వారు తెలిపారు. 19 నామినేషన్లు మొత్తం వచ్చినట్లు వారు తెలిపారు.

## అకాష్ తోమర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**మహబూబాబాద్, నవంబర్ 10(మనం ప్రతినిధి):** రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని జిల్లాకు చేరుకున్న ఎన్నికల పోలీస్ పరిశీలకులు అకాష్ తోమర్ ఐపిఎస్ ని శుక్రవారం ఉదయం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి జిల్లాకు స్వాగతం పలికినారు . ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకుంటున్న ముందస్తు చర్యలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్,జిల్లా భౌగోళిక పరిస్థితులు, ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల , భద్రతా పరంగా తీసుకుంటున్న అంశాలను వివరించారు.

# మేడారం జాతరను తలపించిన పాలకుర్తి కాంగ్రెస్ సభ

**-పాలకుర్తి సభతో కాంగ్రెస్ విజయం ఖాయమైంది**

**-పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి**



**తొర్రూరు, నవంబర్ 10 (మనం న్యూస్):** పాలకుర్తి లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభ మేడారం జాతరను తలపించిందని ఈ సభతో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి,పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డిలు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాలకుర్తిలో జరిగిన కాంగ్రెస్ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభ విజయవంతం కావడానికి కృషిచేసిన ముఖ్య నాయకుల సేవలను మరువలేమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమానుడు ఆనందం ఆపుకోలేక కాలు పట్టుకుంటే రేవంత్ రెడ్డి లేపినందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించి కాలుతో తన్నాడని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావును చిత్తుచిత్తుగా ఓడించి పాలకుర్తికి పంపడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని దుష్ప్రచారాలు చేసిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు నమ్మరన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దుష్ప్రచారాలను ఆపకుంటే కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్విని రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రావు, నిరంజన్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్, జాటోత్ నెహ్రూ నాయక్, హమ్యా నాయక్, సుంచు సంతోష్, మేకల కుమార్, సోమ రాజశేఖర్,చాపల బాపురెడ్డి, ధారావత్ సోమన్న, ముద్దం విక్రమ్ రెడ్డి, కాందాడి అశోక్ రెడ్డి, పోలీస్ వెంకన్న, మెరుగు మల్లేష్, జాటోత్ రవి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

**మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్ మాదిగ**



**తొర్రూర్, నవంబర్ 10 (మనం న్యూస్):** తొర్రూర్ లోని అంబేద్కర్ భవన్లో జరిగిన మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ రేపు హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప మహ సభను జయప్రదం చేయాలని మాదిగ జాతికి మాదిగ ఉపకులాలకు పిలుపునిచ్చారు షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధనలో భాగంగా గత 29 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్నటువంటి మాదిగల సామాజిక న్యాయ మైనటువంటి ఎస్సీల వర్గీకరణ దండోరా ఉద్యమం మొదలైనప్పటి నుండి ఇప్పటివరకు ఉద్యమం వివిధ రూపాలలో కొనసాగుతూనే ఉన్నది అయినప్పటికీ ఈ రాష్ట్రంలో పరిపాలిస్తున్నటువంటి రాజకీయ పార్టీల నాయకులు మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మనకు రావాల్సినటువంటి రిజర్వేషన్ను ఇవ్వకుంట అడ్డుకుంటూ గత 29 సంవత్సరాలుగా మాదిగలను మోసం చేస్తూనే ఉన్నాయి. ఇప్పటివరకు జరిగింది ఒక లెక్క ఇప్పుడు జరగబోయేది మరో లెక్క అందుకనే గౌరవ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ శీతాకాల సమావేశాల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగలకు రావాల్సినటువంటి మాదిగ ఉపకులాలకు రావాల్సినటువంటి రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు హైదరాబాద్ నగరం నడిబొట్టులో పెరేడు గ్రౌండ్లో జరిగే మాదిగల విశ్వరూపాన్ని ఈ రాష్ట్రం దిగ్బందించే విధంగా ఉండాలని 59 కులాలకు సంబంధించిన సబ్బండ వర్గాలు మరి వారి కుటుంబ సభ్యులతో కలిసివచ్చి మేమెంతో మాకు అంత వాటా అనే నినాదంతో వర్గీకరణ సాధించుకునే దిశగా మన అడుగులు వేయాలని ఎందుకంటే ఇది చివరి అంకానికి వచ్చిన అంశం ఇప్పుడు కాకపోతే ఎప్పుడూ కాదు అందుకనే మాదిగ ఉపకులాల ప్రజలకు విద్యార్థి మేధావులకు ఉద్యోగ సంఘ నాయకులకు వర్గీకరణ సమర్థించి ప్రజాస్వామిక వాదులు అందరికీ ఇదే ఆహ్వానంగా పిలుస్తూ హలో మాదిగ చలో హైదరాబాద్ అనే నినాదంతో మాదిగల విశ్వరూపాన్ని ఈ దేశానికి రాష్ట్రంలో ఏలే పాలకులకు చూపించాలని తెలియజేస్తూ లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిస్తున్నాం.

# ప్రజల్లో ఉండేవాడిని...పిలిస్తే పలుకుతా

## నామినేషన్ సందర్భంగా మీడియాతో వనమా వెంకటేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 10 (మనంప్రతినిధి):** నేను టూరిస్ట్ ను కాదు ఇక్కడే పుట్టాను, ఇక్కడే పెరిగాను. ఈ గడ్డ వనమా అడ్డా ఐదు సంవత్సరాలకు ఓసారి పారాషూట్ వేసుకొని వచ్చేవాడ్ని కాదని, పిలిస్తే పలికే, ప్రజల్లో ఉండే వాడినని కొత్తగూడెం బి ఆర్ ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో ఎంఎల్సి తాతా మధుతో కలిసి మాట్లాడారు. చుట్టపు చూపుగా వచ్చి వెళ్లే వారితో పాటు ఇతర పార్టీల వారు ప్రజలకు మాయమాటలు చెబుతూ మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వారి మాటలు నమ్మొద్దని ఓటర్లకు సూచించారు. నియోజకవర్గానికి చేసిన సేవలు మరువలేని అన్నారు. అటువంటి నాయకుడిని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మంచినీటి కోసం అల్లాడే ప్రజల దాహార్తిని కిన్నెరసాని జలాలను తీసుకువచ్చి తీర్చిన మహానుభావుడు వనమా అని తాతామధు కొనియాడారు. త్వరలో గోదావరి జలాలను సైతం కొత్తగూడెం నియోజకవర్గానికి



తీసుకువచ్చేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 76 జీవో ద్వారా కొత్తగూడెం ప్రజలకు పట్టాలి ఇప్పించిన ఘనత వనమాదైన అన్నారు. అండర్ బ్రిడ్జి మొర్రెడు వాగు బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వనమాను గెలిపించాలని కోరారు. 3000 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వనమా వెంకటేశ్వరరావు గెలుపు ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక



సింగరేణి లాభాల్లో సింహభాగం కార్మికులకు బోనస్గా ఇచ్చిన ఘనత కేసీఆర్దే అన్నారు. కెసిఆర్ కు సింగరేణి , తెలంగాణ ప్రజలు రెండు కళ్ళు అన్నారు. 60 సంవత్సరాల చరిత్రలో ఏ పార్టీ చేయలేని అభివృద్ధిని సంవత్సరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపారన్నారు. అన్ని పథకాలు రాష్ట్ర ప్రజలకు అందాలంటే రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలని కొత్తగూడెంలో వనమ వెంకటేశ్వరరావు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వనమాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.